# నాలో - నేను

మా నాన్నేమో ప్రకృతి వైద్యంచేసి యిల్లూ పొలమూ సంపాయించాడు మా తాతేమో మూలికా వైద్యం చేస్తూ పిల్లల పెళ్ళిళ్ళు చేసాడు అనిపించుకున్నాడు. మామేనత్త హీలింగ్ బై డివైన్ టచ్ అని, సిటీలోనే సుఖంగా కాలంగడపగలిగింది. మా పెత్తల్లేమో తేలు మంత్రం వేసి బాధా నివారణా, సూదులకు మంత్రం వేసి పచ్చకామెర్లవ్యాధీ నయంచేసేది. ఆమె తనకు పసుపు కుంకం క్రింద వచ్చిన భూమిని ఒక్క సెంటు గూడా అమ్మలేదు. ముచ్చటగాముగ్గురు అని ముగ్గురే పిల్లలు కలిగారు వారిని చదివించి పెళ్ళిళ్ళు చేసి తన కర్తవ్యం నెఱవేర్చింది. భర్తేమో రోగిష్టి. ఉబ్బసం, బి.పి., మధుమేహం నాటితో బాధ పడుతుండేవాడు.

నాకు వైద్యమంటే నవ్వులాటగా వుండేది. చదివితే అల్లో పతి చదవాలని కోరిక. కాని అది హిమాలయ పర్వతారోహణం లాగా అయింది. మార్కులు, ఎంట్రన్స్ టెస్టులూ అనే మెట్లు గాక మండల్ కమీషన్, యూనివర్సిటీ రూల్సు అన్నీ మెట్లు యెక్కలేక పోయినా మెడికల్ కాలేజీలో సీటు రానేలేదు. మా నాన్న స్టిట్. కాపిటేషన్ అనే ఫీజుగాని, విరాళం గానీ కట్టనని భీష్మించాడు. ఫార్మసీ, యెమ్మెస్సీ వేటిల్లోను సీటు నహీం. హిస్టరీ రాదు, సోషియాలజీ, లా అంటె వెక్కిరింత.

'యేమి పరీక్ష రాయటానికెల్తున్నావు సూరజ్"? అడిగాను నా స్నేహితుడి పేరు సూర్యం.

'హోమియో పరీక్ష" అన్నాడు.

"సులభమే: నీకే తట్టిందా?"

"మా అమ్మ చదవమన్నాది. సూది గుచ్చక్కర్లేదు. కొయ్యక్కరలేదు. నిరపాయకరంగా బాధ లేకుండా వైద్యం చేయొచ్చు అన్నది.

నాకూ వినోదం కలిగింది. వాడు కొనుక్కున్నవి మెడికా మరోటీ చదువుతుంటే సులభంగానే వున్నది. నన్నెవరూ వద్దన లేదు. అదేం చదువనలేదు. తేలిగ్గా పరీక్షలు పాసైనా, ప్రాక్టీస్ మొదట్లో చిన్న జబ్బులు చిన్నపిల్లలూ వచ్చారు. నవ్వుతూనే వైద్యం చేశా. దశ తిరిగినట్టు కలిసి రా సాగింది. పేషంట్సు క్యూలో నిలబడటం కంటబడింది. క్రమంగా దీర్ఘవ్యాధుల పే షంట్సూ రాసాగారు. డబ్బూ కంటపడింది. లక్ష్మి చపల అన్నా రు పెద్దలు, డబ్బు తనుమారటమేగాదు మనుషుల్ని మారుస్తుంది తమకూ తెలియకుండానే మనుషులు తామే మారుతారు. పుష్క లంగా డబ్బు చూసేప్పటికి, దాని విలువ తెలియలేదు నాకు. మనుషులన్నీ పట్టుకుని నా యిష్టమొచ్చినట్లు ఆడించేవాడిని. సర్కార్ అని ఒక యింద్రజాలం చేసి వినోదమిచ్చేవా ండేవాడు వాడి కొడుకు జూనియర్ సర్కార్. తండ్రికి వర్క్‌షాపు వుండేది జూనియర్ తలుపు కంతల్లోంచి, కిటికీలోంచీ చూస్తూవుండేవాడు తండ్రి చూస్తే కసిరి తిట్టి "చదువుకోవాలి. గారడీ వాడికి గౌర వం లభించదు" అని బడికి తోలేసేవాడు. కానీ జూనియర్ సర్కార్‌కి ఇంద్రజాలంలోనే యిష్టత పెరిగిపోయింది. వాడూ యింద్రజాలమే వృత్తిగా పెట్టుకుని, పేరు తెచ్చుకుంటూ చివరికి తండ్రి మెప్పు పొందాడు. విదేశాలు వెళ్ళి ఇంద్రజాలం చూపా డు. రైలు మాయంచేశాడు. అంతా మెచ్చారు.

"అంత పెద్ద పొగబండి యెలా మాయించ గలిగావు?' అనడిగాడు.

'నేనేం మాయించేయలేదు. రైలు అక్కడే వున్నది. ఉన్నది లేనట్టుగా భ్రమ కలిగింది మీకు. తెలివి వచ్చేప్పటికి రైలు అక్కడే వున్నాది. అదెక్కడికీ పోలేదు.' అని నవ్వాడు,

అలాగే ఒకనికి ఒక వ్యాధి నయంగాక బాధపడుతుంటే నేను నయం చేయనా అని అడిగాడుట. వాడు ఒప్పుకున్నాడు బాధ భరించలేక జూనియర్ సర్కార్ మందిచ్చి నయంజేశాడు

ఆ మందు పేరేమిటి అనడిగాడు నయమైనవాడు.

మందుగాదది. ఒట్టి మంచినీళ్లు అనినవ్వేశాడు జూనియర్

నీళ్లంటావేం జబ్బు నయమైతే అని అరిచాడా అబ్బాయి

అసలు నీకు జబ్బేలేదు. నేను మందూ వాడలేదు వూరికే అనుమానంతో బాధపడ్డావు. యేదో జబ్బు అని దిగులుపడ్డావు. నేనిచ్చింది తాగి నయమైందనుకొన్నావు. అంతా భ్రమ అని నవ్వేశాడుట. వాడునమ్మలేదు. గారడివాడు అనివూరుకున్నాడు అలాగే నేను పేషంట్సుతో ఆడి వినోదించేవాడిని. మోచేతి మీద నించి మణికట్టు వరకు వాపు వచ్చి యేడుస్తు వచ్చాడు ఒక స్టూడెంట్. పరీక్ష రాయాలిట. బాధ కుడిచేతిమీదే. పెన్ను పట్టు కొలేక పోతున్నాడుట వ్రాయలేడుట. పరీక్షకు హాజరుకాలేనేమో యెలా? యేడాది చదువూ వ్యర్థమవుతున్నది అని దిగాలుగా చూశాడు.

మానక్కర లేదోయీ! యీ ముందు వంగు. నేను మం త్రం వేస్తాను తగ్గిపోతుంది. పరీక్షలు వ్రాద్దువుకాని అన్నా. ఒప్పుకున్నాడు. యెండ వచ్చాక పొద్దున సూర్యునికేదురుగ నించోబెట్టి, తెల్లగ తోమిన అట్లకాడతో చేతిమీద రాస్తు మంత్రం చదువుతున్నట్టు నటించా. ఆ అబ్బాయి నిజమే అనుకున్నాడు. వాపు తగ్గి, సోమవారం పరీక్షకు హాజరైనాడు.

"తగ్గిపోయిందడీ. పరీక్షలన్నీ బాగా వ్రాసాను." వెలిగి పోయే మొహంతో అన్నాడు. ఫీజు యివ్వబోయాడు.

"అక్కర్లా. నీకేంచేయలేదోయి ఊరికేనే భయపడి పోయి నావుగానీ అదికల్లవాపు. దానంతటదే తగ్గిపోతుంది." ఆ సూడెంటు నవి పచ్చి కిస్‌మిస్‌గుత్తి ఒక కేజీబరువు వున్నదీ. కమలాలు ఓ యిరపై అక్కడుంచీ వెల్లాడు. అంతటితో పూరు కోక మెడనరంపట్టి తగ్గాక బాధ పడుతున్నాడు. మెడ తిప్ప నీయటలేదని ఓయాభై యేళ్ల ఆసామిని తెచ్చారు. తానువెళ్ళి పోయాడు.

"అటుతిరిగి ఆ గోడమీది చిత్రాలుచూస్తు ఆసోఫాలో నుచోండి. పచ్చిగడ్డితో మంత్రంవేస్తా. బెణుకూ నొప్పీ తగ్గిపోతుంది."

అన్నా. నమ్మి, మెత్తని సోఫాలోకూచుని బొమ్మలు చూడసాగా డు అవి మోడల్స్ బొమ్మలు. జగదేకసుందరి యీ చిన్న పిలి కలు రెండుంటాయి వంటిమీద.

నా మానాననేను. వుత్తరాలు రాసుకోటం, చాకలిపద్దు చూసుకుని వచ్చేశా.

"ఇంక తిరగచ్చు. అనంగానే నావేపు తిరిగాడు లింగ రాజుగారు.

"తగ్గిందండీ. కొంచెం మెడ తిప్పగలుగు తున్నాను. రేపు గూడా రానా?" అన్నాడు. అక్కడ కిందబడేసివున్న గరిక పోచలు చూశాడు. "వీటితోనే నా మంత్రం వేశారూ." అనడిగారు.

"ఆఁ ఆఁ వాటితోనే."

మరునాడా రాజుగారువస్తూ పూతరేకులు ఓ కేజీ స్టెయిన్ లెస్ స్టీల్ గిన్నెలోపెట్టి తెచ్చాడు.

ఇవన్నీ ఖర్చు చేసేందుకు మనుషులేరీ? అనే ఆలోచనొచ్చింది. లింగరాజుగారికి బాగా తగ్గింది మెడనొప్పి. ఆయన తమ్ముడు హెల్తాఫీసర్. పంటిమీద శంఖంలాగా లేచిం దట. డ్యూటీకెళ్ళడం మానడు. పన్ను పీకించుకోడుట, తన యిబ్బంది చెప్పుకున్నాడు. "నాకు భయమండీ. పంటిడాక్టరు యేదో క్లిప్పు నోట్లోపెట్టి పట్టుకారుతో పీకుతాడు. భరించలేను." చెంపకు చెయ్యి ఆన్చి అన్నాడు. "ఆ యింజెక్షనూ తీసుకో లేను. తిమ్మిరెక్కి నెప్పి తెలియదు అంటాడు డెంటిస్టు. నాకు ఎలర్జీవచ్చి దగ్గొస్తుంది. బాధాకరం" అని యిబ్బందిగా చూసాడు హెల్తాఫీసరు.

నేనయం చేస్తాగ ఆఫీసుకెళ్ళచ్చు. దోరగ పండి గట్టిగ వున్న బొప్పాయి తెచ్చి, పల్చని చెక్క తీసి, ఆ గుల్ల మీదుంచండి. పోనీ నేనె తెచ్చిస్తా కూచోండి. ఈ పత్రికలు చూస్తుం డండి.

లోపలికెళ్ళి వదినిముషాలకల్లా వచ్చి ముక్క యిచ్చాను అయన నామీద గట్టి నమ్మకముంచి దాన్ని పంటిమీద బుగ్గకిందుగ అనించి పెట్టుకున్నాడు. పోవచ్చా డాక్టర్ అని లేచాడు.

ఆ!ఆ! పోవచ్చు ఇంకా స్పేర్ ముక్కలివిగో. ప్లాస్టిక్ భరిణెలో ఉంచి యిచ్చాను. చాలా సంతోషించాడు.

అన్నం తినేప్పుడు, నిద్రబోయేప్పుడు తీయాలా?

అక్కర్లా. బాగావేడెక్కి నట్టుండి వాడి పోతుంది అపుడు పారేసి స్పేర్‌ముక్క పెటుకోవాలి. ఇలా అరగ, అరగ వుంచితే నయమవుతుంది. అని పంపేశా.

ఈ మాటు హెల్తాఫీసరొక్కడే వచ్చాడు. ఇన్విటేషన్ యిచ్చాడు.

రేపు మునిసిపల్ హైస్కూల్ అనివర్సరీ. ఆటల పోటీలు ఏంటర్‌టయిన్ మెంటు, ఆరోగ్యవారం జరుపుకుంటారు. మనం సెలెక్క కమిటీతో వెళ్ళి, ఆటల పోటీల్లో పాల్గొన్నవారికి మెమెరీ టెస్ట్‌లో ఫస్టు వచ్చిన స్టుడెంటునీ, నాటకాల్లో బెస్ట్ యాక్టర్‌నీ యెన్నిక చేస్తాము, ప్రైజెస్ యిప్పిస్తాము. మీరు రావాలి. నా నెప్పి, బాధా తగ్గిపోయాయి. మంత్రించినటు తగ్గింది. అనినవ్వాడు.

మంత్రించే యిచ్చాను. నేనూ నవ్వాను.

ఆటలపోటీల్లో ఆడపిల్లలుంటారని నేనూహించలేదు. అసలది ఆడపిల్లలూ, మగపిల్లలూ కలిసి చదువుచున్న బడి.

తెలుగు మీడియం. హైస్కూల్ స్టాండర్డ్ వచ్చినవారంతా వయ సొచ్చిన పిల్లలే.

పంజాబీ దుస్తులేసుకున్న అమ్మాయిలు, పరికిణి చొక్కా వేసుకున్న వాళ్లూ, ప్యాంటూ,షర్టు వేసుకున్నవాళ్లూ పాల్గొన్నారు పరుగు పందెం, సాక్‌రేస్, కళ్ళగంత, మూడు కాళ్ళ పందెం, లైమ్ అండ్ స్పూన్, త్రెడ్ అండ్ నీడిల్, వుర్లగడ్డ యేరుట, మ్యూజికల్ చెయిర్ వంటి పందేలలో పాల్గొన్న వారికి నిండా పదహారేళ్ళులేవు. చాలా ఉత్సాహం మీద బడటమే. వీడు మగ వాడు అని మరచిపోతారేమో ఆ వుత్సాహంలో. మగపిలలు చెడుగుడూ మొదలైనవి విడిగా పెట్టుకున్నారు. ఆరోగ్య వారంలో, తెల్లని స్పాట్‌లెస్ దుస్తులేసుకొని తెల్లనిపళ్లూ, కళ్లూ బలంగా, ఆరోగ్యంగా కనబడుతూ పోటీబడ్డారు పిల్లలు. ఆడ పిల్లల కళ్లలో మెరుపూ, మొహం మీదనవ్వూ మరింత వన్నె తెచ్చాయి. సెలక్ట్ చేసి ఫస్ట్ సెకండ్, థర్డ్ కన్సొలేషన్ ప్రైజస్ యిచ్చాము. నాటకాలలో బాగానటించిన వారికీ, తీయని గొంతుతో కోయిలలాగా పాడినమ్మకే యిచ్చాము బహుమానం

అప్పట్నించీ మొదలైంది బాధ ప్రైజులు కొట్టిన ఆడ పిల్లలు పరుగెత్తుకుంటూ వచ్చి మీదబడ్డట్లు కలవచ్చి వళుజలద రించేది. అంతవరకూ. నవ్వుతూ పేలుతూ పేషంట్సుతో ఆడే నేను, నేనే పేషంటుసైనట్టు తోచింది. ఇంకా ఇబ్బంది ఫీలైనా ఆడపిల్లలు నవ్వుతూ బడికెల్తూ నేను తారపిల్లగానే, కిలకిలా నవ్వుతూ పలకరించగానే ఆ రాత్రికి అన్నం నిద్రా వుండేవి కావు నాకు

పెళ్లి చేసుకోమని వత్తిడి వస్తూనే వున్నది. అతంతే భయంకరం తాషామర్పాలూ, చొక్కాలు, ఆడవాళ్ళ మాచెడ్డ న్యూసెన్సు. అదంతా డ్రామాలాగా జరుగుతుంది. అసలు తర్వాత బైటపడతాయి. దాంతో 'దీన్నెందుకు చేసుకున్నానా అనుకునేవరకూ వెళ్తుంది వ్యవహారం. నాయీడు స్నేహితులు బంధువులూ, వాళ్ల అనుబవాలు చెపుతుంటే, "వీళ్లు తొందరబడి పెళ్లాడినట్టున్నారే.' అని పించింది. అందుకని పెళ్లినివాయిదా వేస్తూ వచ్చాను.

లేడీపేషంట్సు వేళాపాళాలేకుండా రావటం యెక్కువైంది "సంప్రదించు వేళలు" అనే బల్ల చూడరేమో అనుకున్నా.

ఇద్దరు మిత్రులు డైవోర్సుకు తయారైనారు పెండింగులో ఉన్నది వ్యవహారం. ఇద్దరు బంధువులు షెకాపెకెడ్ హజ్‌బెండ్సే అయినారు. మరొకరు విదేశం వుడాయించాడు. ఇంకోడు తలకుమించిన వ్యాపారంలో తలమునకలై ఎవరికీ అందటం లేదని తెలిసింది.

పెళ్లివాయిదా వేయటం సులభంగానే వున్నది గానీ, ఓ పిల్లని పట్టాల్సి వచ్చేట్టున్నది. డేంజరే సిగ్నల్స్‌లాగా లేడీ పేషంట్సు ఫోన్‌చేయటం, రాత్రిళ్లు జబ్బుఎక్కువైందని యింటికివచ్చి చూడాలనటంలో మోసం గ్రహించాను. లాభంలేదని మనిషిని, తంతులేకుండా పట్టాలని చూస్తుండగా అదృష్టం కలిసి వచ్చింది. పిల్ల అందింది.

ఎక్కడికో పారిపోవాలన్నట్టు మాటాడేది. ఏదో యిబ్బం దిలోంచి గట్టున బడాలన్నట్టు కనబడేది. సైకిలెక్కి బడికి వెల్తుంది. బొట్టూభోగం, షోకులూలేవు. స్పోర్ట్సులోపాల్గొంటు న్నది. డాబూదర్పం లేవు. చాలాసాదాగా వుంటుంది. అంతర్ కళాశాల పోటీల్లో పాల్గొంటున్నది. వక్తృత్వ పోటీకెళ్ళి షీల్డ్ తెచ్చి తనకాలేజీ కిచ్చింది. నాటక పోటీల్లో పాల్గొని పోర్షియా లేసి చెస్టియాక్సైస్‌సైజు కొట్టింది. లలిత సంగీతంపాడి ప్రైజు తెచ్చుకున్నది. జానపద నృత్యం చేసి మెప్పు పొందింది. మాట్లాడించి చూస్తే అభ్యుదయ భావాలూ, హై థింకింగ్, ప్లెయిన్ లివింగ్‌లాగా తోచింది.

సంబంధం స్థిరపరుచు కునేముందు వివరాలు తెలుసు కోవాలిగదూ. తోడబుట్టినవాళ్ళూ తల్లీ బాగానే ప్రేమగానే చూసు కుంటునట్లు తెలిసింది. కనక నానెత్తిన బరువుగా వుండదను కున్నా. మంచిపేరే వున్నది కుటుంబానికి. యేవో చిన్న చిన్న జాబ్స్ చేస్తున్నారు కుటుంబ సభ్యులు, చదువులూ చిన్న వే. బి యె అనిపించుకుని జీవిత భీమా సంస్థలో గుమస్తాపని చేయా లని వున్నట్టు మాట్లాడింది. లేదా టైపిస్టుగా డబ్బు గణించా లని వున్నదన్నది. అదీకాకపోతే తెల్లని యూనీఫాం ధరించి నర్స్‌గా మానవసేవ చేయాలని చూస్తున్నా నన్నది అన్నీ ఐడియాస్ మంచివే. పెళ్ళి చేసుకొని స్థిరపడాలని వున్నదనదు.

'పెళ్ళి చేసుకున్నది మొదలుకొనీ, అవమానాలూ, నా వారికి తిట్లు అత్తవారిని నెత్తిన పెట్టుకోటం బావగారిపిల్లల్ని సాకటం వంటివి పాతచింతకాయ పచ్చడిలాగా ఉంటాయండీ.

అని నవ్వింది. పార్కులో గడ్డిమీద కూచుని నేను సిమెంట్ బెంచ్ మీదున్నా. చేతిలో దినపత్రిక. రేడియోలో గ్రామస్తుల కార్యక్రమం వినబడుతున్నది.

"చేసుకోక పోతే చెడ్డపేరూ, నిందలూ రావూ?" అన్నా రానీండీ, యెలాగో వస్తాయి అవన్నీ అన్నదెటో చూస్తూ అంటే ఫ్రీ లౌ యిష్ట కాబోలనుకున్నా. అందులో వచ్చే క్రిసిస్‌లను తానే దాటగలదనుకున్నా. పార్ట్‌టైమ్ జాబ్ చేస్తున్నది. మేజరైంది. అంతా అనుకూల పరిస్థితిలాగా కనబడింది. ఇంద్రజాలంలో యిరుక్కున్నాననుకోలేదు.

మంచి అద్దం, దువ్వెన మోడరన్ బాంగిల్స్, హాండ్‌బాగ్ కొనిచ్చా. స్నేహం మొదలైంది. ఎగ్జిబిషన్ చూస్తు రాత్రి తొమ్మిదిన్నర వరకూ యిద్దరం కలిసే గడిపాము. రహస్య జీవితం యిష్టమేమో ననుకున్నా. తీరా చూస్తే మరోడితో నవ్వుతూ మాట్లాడుతూ సినిమా హాలు దగ్గర కంటబడింది. వాడు తనకూ రెండు టిక్కెట్లు తెచ్చిపెట్టమని యాభై నోటందించాడు.

మరోసారి వాళ్ళింట్లో పిల్లవాడికి జ్వరమొస్తుందనీ, పడక వేశాటనీ తెలిసి నేనే పెళ్ళా. అంతా సంతోషించి చాలా మర్యాద చేశారు.

హాస్పటల్‌లో చేర్చమంటారా? అన్నది పిల్లవాడి తల్లి.

అక్కర్లా, మందు తెచ్చా. ఇది వాడండీ. రేపు సాయంకాలానికి జ్వరం తగ్గిపోతుంది. నె మళ్లా వస్తా, అది వట్టి జ్వర

మే, వూరంతా వున్నాయి. తొమ్మిది రోజులుండి తగ్గిపోతుంది భయం లేదు. మందిస్తే పిల్లవాడిచేత మింగించారు.

నే వచ్చేస్తుంటే మసక వెల్తురులో నా ప్రియురాలు మరో డితో వస్తూ కంటబడింది. 'గుడ్ బై సుణీ! మీ వాళ్ళు చెప్పినట్టు వినాలి నువ్వు. లేకపోతే నష్టి పోయేది నువ్వే. నన్ను మరచి పోవాలి. నీ ఆలోచన కొనసాగితే మరిద్దరం ముప్పెత్తుకోవాలి.' నవ్వుతూ భుజం తట్టి పంపించేసింది. వాడు వెనక్కు చూస్తు వెళ్లాడు. నేను ఆటో రాగానే దాంట్లోకి దూరి పోనీమన్నా వాడు రౌండ్ తిప్పి పోనిస్తుంటగా వెనక్కుచూస్తె ఆ అమ్మాయి యిం ట్లోకి పోతున్నది, నన్ను గమనించలేదు. 'యేమిటీ దీని వుద్దే శం? అనిపించింది. అలాగా వాళ్ళింటికి వస్తు, పోతువుంటే కొత్త ముఖాలు కనిపించాయి. అఅమ్మాయిని సినిమాకు రమ్మని జబర్దస్తి చేస్తు జనిపించారు.

'పోనీ పోరాదుటే" అన్నాడు అన్న.

'యేమిటోయ్, నీ సిస్టర్ స్టబ్బొర్నగ్గా జవాబిస్తున్నది. ఇంటి దగ్గర దింపి పోతావంటుంటినిగా? అన్నాడు స్కూటర్. తల్లి ప్రోత్సహించింది. యిష్టంలేనట్టు నటిస్తూ వా డివెం ట వెళ్ళనే వెళ్ళింది నా ప్రియురాలు. నిజంగా అయిష్టతేమో అనిపించింది

వీళ్ళంతా దీన్ని భ్రష్టు మార్గాన పట్టిస్తున్నటున్నారే, వ్య భిచారానికి ప్రోద్బలం చేస్తున్నటున్నారు, దీన్ని కపాడటం నా కర్తవ్యం ముందు ముందు యీ చెడ్డపేరంతా పైకి వచ్చి నికి పనికిరాకుండా పోవచ్చు అనుకున్నా,

యేమిటీ వాళ్ళ వుద్దేశం? అది నా ప్రియురాలని తెలియదా? పెళ్ళి చేసుకోకపోతే మాత్రం? ఆ టాపిక్ యెత్తకపోతేనేం మొనేటరీ హెల్పు, ఉచిత వైద్యం చేయటంలేదు డబ్బు లేదని వదిలేస్తానా? నాది మంచి మనసు. నెను ఆనెస్ట్, అనుకున్నా, ఆ పిల్లవాడికి నె చెప్పినట్టు జ్వరం తగ్గిపోయిందా లేదా?

అక్కడికీ భరించలేక ఓ నాడు నిలేశా "యెవడితో బడితే వాడితో పోతావేం? స్కాండల్స్ లేవపూ?"

తీయగా నవ్వుతూ అన్నది. మీరెలాగూ చేసుకోరుగదండీ మీ యింటికీ రాను. అయ్యో! యీ గోరిల్లాను చేసుకుంటావా యేం రా. దాన్ని వెంటేసుకు తిరుగుతున్నావూ? అనలేదూ మీ వాళ్లు. ఆ నాటినుంచే మీరు భయపడిపోయి నన్ను వెంటేసుకు తిరగడం ఆపేశారు కాదా. నేనెవడితోబోతే మీకెందుకూ. యేమైపోతే మీకెందుకూ జెలసీ. ష్యూర్ జెలసీ, నా కోసం యెవరూ రాగూడదు. గోతికాడ నక్కలాగా మీ కోసమే వెయిట్ చేయాలా బా - నవ్వింది.

యెంత అహం! మంచి దుస్తులుగూడా వేసుకోలేదు నేనే నాడో ప్రెజెంట్ చేసిన పంజాబీ డ్రెస్ అది. దీనికి నా సంగతి తెలియదు అనుకున్నా.

## 2

బిత్తర చూపులు చూస్తూ ఆఫీసుకొచ్చేసింది. ప్యూన్ లోపలికి రానిచ్చాడు. నేను మందుల లిస్టు చూస్తూ అన్ని వచ్చాయా లేదా అని చూస్తున్నా. తలెత్తెప్పటికి యెదురుగా నించున్నది. మందులన్నీ సద్ది మెడికల్ హాల్లోకొచ్చా.

యేమిటి? అన్నా నిర్లిప్తంగా.

యెట్లా? పరీక్ష వ్రాయాలి. హాల్ టికెట్ తెచ్చుకూవాలి

ముందే జాగర్త పడద్దూ?

పడినా మందులు పనిచేయలేదు.

నీకు తెలిసే గదూ వచ్చావు? మీ అమ్మ యెందుకు పోని చ్చింది? యేం రాబోతోందో తెలియదూ? మీరంతా పూహించేది జరగదని మీకు తెలుసు నాకు తెలుసు. ఇవాళ వెళవెళపోతావేం? పరీక్షా? మరోమారు అప్పియర్ కావచ్చు. పోయేదేమున్నది? ఎబార్షనిష్టుని పంపిస్తే ఆమెను తిట్టి, అవమానించి తోలేశారుట. వాటీజ్ ది ఐడియా. కనదలచుకున్నావా? పో. కనేసేయ్ హెల్పు యెలాగు వుంటుంది. నేనేమీ అన్యాయం చెయ్యను. నవ్వుతూ చూశా. ఆపకుండా కన్నీళ్లు చెంపలమీద జారుతున్నాయి. నా ప్రియురాలికి వాడేమైనాడు? నీ కోసం తపించాడుగా. వాడినీ తిరస్కరించావా? అని టీజ్ చేశా.

వాడిది స్వచ్ఛమైన ప్రేమేగా తప్పు చేసినా చేసుకోవాలి అదీ గొప్ప అన్నా.

నిలబడేవున్నది. కన్నీళ్ళూ ఆగలేదు, కానీ నవ్వు మొహం తో అన్నది. వాడెవరూ? మామయ్య కొడుకా. వాడింకా సంపా దనా పరుడు గాలేదు. వాళ్ళమ్మ వాడి మెడలు వంచి, మంచి కట్నంతో నచ్చినమ్మాయిని పెళ్లి చేసేసింది. వద్దు అంటే కడు పుతో వున్నదాన్ని చేవుకుంటావాయేంరా? అని చావగొట్టి చెవులు మూపి గదిలోపెట్టి తాళం వేసిందిట వాళ్ళమ్మ. యెట్లా వస్తాడు

యెలా చేసుచుంటాడు, పెత్తల్లి, పింతల్లి, మేనమామ అనే గూండాలు వాడికి బాడీగార్డ్సు మెడ వెనక్కు వాల్చి నవ్వుతూ నిలబడింది.

నేను లోపలికెళ్ళి మళ్లా వచ్చేప్పటికి అక్కడ లేదు. నేను మంచివాడినేగా? యేదైనా మార్గం చూసేవాడిని. తెలివి తక్కువగా వెళ్ళిపోయింది. వాళ్ళింటికెళ్ళ బుద్ధిగాలా నాకు. వాళ్ళంతా తాగుమోతులు, తాగి మీదబడి కొడతారేమో. పిచ్చివాళ్ళుగూడా వున్నారుట వాళ్ళింట్లో. వాళ్ళ తాత తాగివచ్చి నిషాలో పెళ్లాన్ని కొట్టాడుట. ఆమె చచ్చింది. తాగిన నిషాలో కొట్టాడని తేలిక శిక్ష పడింది ఆరేళ్లు. తరవాతాయన యెవరికీ కనబడలేదుట. బైరాగుల్లో కలిసిపోయాడన్నారు.

## 3

ఆడవాళ్ళు రావటం తగ్గిపోయింది. పీడ విరగడైంది అనుకున్నా. "యిక్కడ నెప్పి, అక్కడ నెప్పి అని చేతులెత్తి చూపించనూ నెప్పి వున్నచోట తాకి చూడమననూ చేస్తారు ఫూల్స్." "విన్నాగా, తగ్గిస్తా, తాకక్కరలేదు."అంటే సిల్లీనవ్వు ఇంటికి పోవటానికి గుండెలు కీచు, కీచు మంటై. అన్నం గూడా అక్కర్లా యిహ. పెళ్ళి సంబందాలు వల్లె వేస్తుంటే వింటేనే కడుపు నిండుతుంది అనుకుంటారేమో. చిరాకెత్తింది.

"అయిపోయేగా పెళ్ళీ. ఇంకా యేం సంబంధాలు? అన్నంబెట్టవా?" అన్నా తల్లితో.

ఆవిడ నోటిమీద చెయ్యి వేసుకుని, నడ్డిమీద చెయ్యి వేసుకుని, 'యెప్పుడైందీ? యెక్కడైందీ? నన్ను పిలవలేదేం? యెవర మ్మాయీ?' అని దీర్ఘం తీసింది.

నాకు నవ్వు వచ్చింది. యెవరమ్మాయో చెప్పా.

మా అమ్మ నేల కూలి సెత్తీ, నోరూ కొట్టుకుంటూ శోకాలు పెట్టింది

'అయ్యో! వేరే మతస్థుడితో సంబంధం పెట్టుకున్న దాని కూతురా! నీకిదేం పోయేకాలం? ఇంకెవరూ కంటబడలా? అంత ఘాతుకాలూ, హత్యలూ చేసుకున్న వాళ్ళ అమ్మాయిని చేసుకున్నా బావుండేదే. పాములవాళ్ళ పిల్లను చేసుకోక పోయినా దాన్ని యీ యింటికి తెచ్చి నా కోడలని నలుగురుకీ చూపాలా అదే నా మొహాన రాసున్నదీ?'

అక్కర్లేదు. చూపక్కర్లేదు. వాళ్ళవాళ్ళ దగ్గరే వుంటుంది అని ఓదార్పుగా అన్నా.

ఇంతలో నా దాయుది తమ్ముడు యికిలిస్తూ వచ్చి, 'అన్నాయి తండ్రి కాబోతున్నాడు.' అని నాటుబాంటుపడేశాడు దాంతో నిప్పు రవ్వలు లేచినై.

"ఇంటికి తెచ్చి, పురుడూ పుణ్యం చూడాలా నేనూ. నామ కరణ మహోత్సవం చేయించాలా అని పెడ బొబ్బలు పెట్టింది. ఆ కేకలికి చాలా మంది పోగైనారు.

యేమిటేమిటి? అని అడిగారు.

నువేం చేయక్కర్లా. వాళ్లే చూస్తారు. అదే చేసుకుంటుంది నువ్వు అనవసరంగా రభస చేస్తున్నావు. అనేసి వెళ్ళి పోయినా

4

మనసు పీకుతూనే వున్నది. యేదో హాస్యానికీ అంటే సీరియస్‌గా తీసుకుని వెళ్ళిపోయింది. వాళ్ళెవరూ వూళ్ళోనూ లేరు. నే మంచి వాడినీ గనక కూపీలాగుతున్నా. మరోడైతే గమ్ముగ నుండిపోయేవాడు. పరిస్థితి చేయి దాటిపోయినా నేను కాదు, నాకు తెలియదు అంటానా. తప్పుగా అర్థం చేసుకున్నది నా ప్రియురాలు. నా ప్రేమలోతు మోకాటి లోతు అనుకున్నది సముద్రమల్లే గంభీరమైనది నా హృదయం. హోమియో హాల్‌లో కూచుని మందుల కోసం వచ్చిన వాళ్ళకి మందులు అమ్ముతున్నా. ఒక రైతు కొడుకు ఇరవై యేళ్ళ అబ్బాయికి ఒక అల్లోపతి డాక్టరు యిజెక్షనిచ్చాడుట. కుడిచేయి మణికట్టు దగ్గర నించీ చేయి మోడి నిరుపయోగమైంది.

యెట్లా బాబూ! పొలం పన్లు, తవ్వకం, కట్టడపు పనులు తప్పితే నాకేమీ రాదు. పలుగూ, పారా పట్టటమో, తట్టనిండా కాంక్రీటు నింపితే నెత్తికెత్తుకోటమో. మీరు నయం చేయగలరా అని విచారంగా చూపిస్తూ, చూస్తూ అడిగాడు.

"ఆ ఆ నయంచేయగలను" అన్నా. దేవుని మహిమ వల్ల వాడికి నయమైంది. యథా స్థితికి వచ్చి పనిలోకి సంతోషంగా వెల్తున్నాడు. ఆ అబ్బాయి ఓనాడు పులి చర్మం తెచ్చి, నేల మీద పరచి చూపించాడు. గోళ్ళుగూడా వున్నాయి బాబూ! చూశారా! మా చిన్నాన్నకి ఫారెస్టు ఆఫీసులో పని. నాకిచ్చి అమ్మి డబ్బు చేయగలవా? అనడిగాడు. చూస్తాను అని భరోసా యిచ్చాను. ఇది మీరు తీసుకోండి బాబూ. యెంత అందంగా

వున్నదో చూశారా. దానికి ఖరీదు నేనిచ్చుకుంటా. అని వెళ్ళ బోయాడు.

వెళ్ళకు. దాని ధర నేనిస్తా. చాలా బాగున్నది అన్నా.

వద్దు బాబూ. నా చెయ్యి మామూలు చెయ్యి అయినాది. అదే పదివేలు. పనికి రానేమో అని భయపడి పోయినా పలుగు పట్టగలిగిన రోజున యెంత సంతోషం గలిగింది. మీ రుణం యీ చర్మంతో తీరుతుందా అంటూ వెళ్ళిపోయాడా కార్మికుల బిడ్డ

ఆ చర్మం మాస్తుందని రోజూ బ్రష్ చేస్తా. అలా చేస్తుం డగా ఒక అమ్మాయి వచ్చి నిలబడింది. మోడెక్కలాగా వున్నది మందు కావాలని చీటీ చూపించింది.

పులి చర్మం వంకే చూస్తూ నిలబడింది.

ఆ గోళ్లు అమ్ముతారా. చాలా ఖరీదు. మా ప్రిన్సిపాల్ అడిగింది. రెండు గోళ్లు కావాలిట. అన్నది.

నేను పులి చర్మం మీద అరిచేతితో రాస్తూ నవ్వులాటకన్నా పులి అన్నా మీద చెయ్యి వేయనిస్తుంది గానీ, ఆడపిల్ల ముట్టు కోనివ్వదు చెయ్యి ఆసలే వేయనియ్యాదు. కానీ ట్రాన్సుపెరెంట్ గుడ్డలేసుకొచ్చి దగ్గరగా నిలబడి కవ్విస్తుంది. అన్నా

కలంచునే సతుల మాయక ధీరచిత్తంబుల్ అన్నాడు కవి పరాయి బిడ్డని పల్చని దుస్తుల్లో చూస్తే వెర్రెత్తుతుందా మీ యింట్లో మీ తల్లి, చెల్లెలూ, వదినా తడి బట్టలతోనూ, అర్ధనగ్నం గానూ తిరుగుతూ కంటబడితే మీద చెయ్యి వేయ బుద్ధి గాదా?

వెయ్యి అబద్ధాలాడి ఒక పెళ్లి చేయటం చాతగాదు గానీ, పెళ్లి తప్పించుకోవటానికి వెయ్యి అబద్ధాలాడుతారు మీ వంటి ధీరులు. వాటీఫూల్ వన్ మస్ట్‌బీ అపరాజిత బాగా ఫ్లర్ట్‌చేసేదాకా ఎంకరేజ్ చేసి దాని యిబ్బంది తెలియగానే, తల్లి స్కర్ట్ వెనక దాక్కున్న మగధీరులు గదూ మీరు? అని గదిమిందా అమ్మాయి.

ఇప్పుడు బాగా గుర్తు వచ్చింది పరుగు పందెంలో ఫస్ట్ వచ్చి, రిబ్బన్‌కి ఛెస్ట్ ఆనించిన అమ్మాయి యీ అమ్మాయి. రిబ్బన్ దగ్గరే వున్నాన్నేను రిబ్బన్ తెగింది. నాకు నవ్వు వచ్చింది.

"యెక్కడుందీ అపరాజిత" అన్నా.

"దేనికీ'' అని కళ్లు పెద్దవి జేసింది. మొహం చిట్లించింది.

"యెంత వెదికినా కనపళ్ళేదు. మాయుంగావటం తెలివి తక్కువ. వాళ్ళవాళ్ళంతా దయగలవాళ్ళేనే. ప్రేమగానే వున్నారే. పుట్టినే బెదరి యెవర్నోయేదో అంటారని తానే వూహించుకుని దాక్కున్నది. దాక్కోవటం తెలివిగలపనా? యెదిరించి పోరాడాలి."

"మీరు చేయలేదే మీరు పేర్కొనేవి? యెందుకనరు?'' అన్నది చిటచిటలాడే మొహం అందాన్ని కోల్పోయింది.

యెందు కంటారు?

జెలసీ వల్ల, లోకువ కావటం వల్ల. అదిగూడా తెలియదు.

జెలసీ యెందుకూ? లోకువెందుకూ? నాచురల్‌గా వున్నది గర్వ పడాలి. యెంత గొప్ప హేండ్సమ్ మేట్ ఉచితంగా అందాడు! అన్నా నవ్వుతూ.

అటువంటి వాడు జతపడేప్పటికి, తమను వరించలేదే అని జెలసీ. అందగా వుంటాల్సినవాడు తెలియనట్టుండిపోతే లోకువై పోదూ? మందివ్వండి పోవాలి. అని కసిరింది.

మందిస్తూ అడిగాను నిన్నటి వరకూ వాళ్ళమ్మాయేగా. ఇంతలోనే పరాయిదైంది? అట్లా మారిపోతారనుకోలేదు. అందరికీ తెలుసుగా! అని దీర్ఘం తీశా.

అందరికీ మీరెలాంటివారో తెలియదు. ధూర్తుడని తెలియదు. పెద్ద మనిషనుకున్నారు.

ధూర్తుడంటే? నవ్వుతూనే అడిగా.

పెళ్ళి సంగతెత్తకుండా మీదబడి సంఘ విరుద్ధమైన పని చేసి నింద ఆడపిల్లమీద రుద్దేవాడు. అర్థమైందా? అర్థంకాకపోతే హిందీ, ఇంగ్లీషు, వుర్దూ, అరవం, ఫ్రెంచ్, జర్మన్ భాషల్లో చెప్పేదా? అని హేళనగా నవ్వింది.

ఆ భాషలు నాకురావు. చెప్పినా అర్థంగావు. అపరాజిత యెక్కడున్నదీ చెపితేచాలు.

చెప్పను. చెప్పొద్దన్నది. బిల్ యేదీ?

చెప్పొద్దు అన్నది గానీ, చూపించవద్దు అనలేదుగా. కూడా వస్తాను. చూపించవచ్చు. యెక్కడున్నదీ తెలుసల్లే వున్నాది. బిల్ యిచ్చేశా. అందంగా తీయగా నవ్వుతూ.

నేను మోటార్ సైకిలు మీద వచ్చా. తాకకుండా కూచుంటె తీసికెళ్తా. మీద చెయ్యి వేసినా, తాకినా సైకిలు రోడ్డుమీద పడేసి వెళ్ళిపోతా. బిజినెస్ మొహం, ఆఫీసర్ గొంతు పిల్లకి.

"అగ్రీడ్. కొట్టుకి తాళం వేసి వస్తున్నా" డబ్బు పొరుగులో పడేసి కొట్టుకి తాళం వేసి నవ్వుతూ వెంట వెళ్లాను.

## 5

బెల్ కొట్టాము. గొలుసు తీయకుండా తొంగిచూసింది. ఫ్రెండ్ అనుకుని తలుపు తీసింది. నన్ను తెచ్చినమ్మాయి వెళ్ళిపోయింది. నేను చొరవగా లోపలికెళ్ళి తలుపు గడియ పెట్టాను.

నిలబడే వున్నది. కూచోమని గూడా అనలేదు. దెయ్యపు చూపు. నేను మంచివాడిని గనక కింద కూచున్నా. చేతులు కలిపి కాళ్ళచుట్టూ వుంచి పరిసరాలు చూశా.

"యేం పుట్టింది నీకు? నేచూసినప్పుడు బాగానే వున్నావే మతి లేనిపని చేశావు. లేనిపోని వరీతెచ్చిపెట్టావు. యేం జరిగిందీ చెప్పినా, నేను పరిష్కరించేవాడిని. నాకామాత్రం సమర్థత లేదనా నీ వుద్దేశం. చాతగాని వాడినా? ఈ వెధవతో చెప్పేదేమిటనుకున్నావా?

నవ్వను గూడా నవ్వలేదు నా ప్రేయసి. సీరియస్‌గా చూస్తూ అన్నది, యేదీ సమర్థులైనట్టు రుజువు కాలేదు. బెల్గించటంలోనూ, మోసగించటంలోనూ వున్నది చాతుర్యం."

'మోసమేమున్నదిందులో. నీమానాన నిన్నొదిలేయదలచుకొంటే యెక్కడున్నదీ తెలుసుకోవటానికి కారాటపడతానా? తెలియగానే పరిగెత్తుకొస్తానా. తెలివి తక్కువ. అతిథి సత్కారం బాగాలేదు. అని లేచి యింకో గదిలోకెళ్ళి మంచినీళ్ళు ముంచి

తాగి, అన్నం బెట్టుకు తిన్నా. "ఇట్లాటి అడివి మనిషి అందిందే నాకు? చాలా కల్చరున్నదను కొంటినే. మట్టి బుర్ర. ఎబార్షన్ అన్నాటా! అదో తప్పు పట్టింది. సెరిమని యెగ్గొట్టితేనేం. మనిషి నొదిలేస్తానా? నాకు బాధ్యతలు తెలియవా? ఘనంగా సంఘా చారం పాటించి నేను డిమాండ్ చేసినవితేలేదని బ్రైడ్ బర్నింగ్ చేస్తే సంతోషించేదేమో. అటువంటి పన్లంటే నాకసహ్యం అను కుంటూ చాపమీద వాలాను. నిద్రబట్టింది.

పిల్లవాడి యేడుపుకి మెలకువ వచ్చింది. లేచి వెళ్ళి చూస్తే పిల్లవాడు భుజం మీదున్నాడు. చిచ్చి కొడుతున్నాది. తలెత్తి యేడుస్తున్నాడు.

"యేమిటి బాధ. నన్ను చూడనీ.'

'పళ్లు వస్తున్నాయి. జ్వరం, మోషన్సు. యేమీ తినడు' తాగడూ, చేతుల్లో నిలవటం లేదు. అన్నది.

ఉండు. యేడవకు మందు తెస్తా తగ్గిపోతుంది. అలా అంటూనే తలుపేసుకోమని బయటికి వచ్చి లిఫ్టు వేపు వచ్చేశా. రోడ్డుమీద కొస్తే దగ్గర్లో హనిమూన్ హాల్ అనే షాపు కంటబడింది

'హమ్మయ్య! అనుకుని మందులు తెచ్చివాడాను.

ఆవుపాలూ, గేదె పాలూ, మేకపాలూ పొయ్యరు. టీవీమీద ఏదీ చూడటంలేదు, అది వాడాలి అన్నా నవ్వుతూ.

టీవీ వుందేమిటీ, టీవి మీద చూపేవన్నీ కొనగలిగితే యీ స్థితిలో యెందుకుంటానూ?

చెప్పుతున్నది. దీనికి నా సంగతి తెలియదు అనుకున్నా.

చిన్న స్టాండు వుయ్యాలు, ఆహారము, మందులు, స్టౌ, కావాల్సిన సామాన్లు, ఫోల్డింగ్ బెడ్, రెండు కుర్చీలు, టేబిల్, షెల్ఫ్, అన్నీ తెచ్చి అమర్చాను. టేబిల్ ఫాన్, బీరువా, రెడీ మేడ్ గుడ్డలూ, ఆటసామాను. వంట సామాను, బిస్కట్లు, పళ్లు, కూరలు గోడగడియారం.

వంట రుచిగానే చేసింది ప్రేయసి. బుద్ధిగానే వున్నది.

మరోమారు మగవాడిననని ఋజువుచేశా.

మళ్లా మాయంగాపోకు. హాయి దేమీ లేదు. నే వస్తూనే వుంటాను. యెవరో యేదో అంటారనీ వూహించకు. యెవరూ యేమీ అనలేదు నిన్ను, నేను నువ్వు అనుకునేంత చెడ్డవాడిని గాను.

## 6

ప్రేయసి లోబడి ది. నాకూ పెళ్ళాముున్నదని గర్వించచ్చుగదా. అని సంతోషిస్తుంటే అడివి మనిషిలాగా దెబ్బగ్గోళీ ఢాఫ్ అన్నట్టు గోలీలాడుతున్నట్టు పిల్లల్ని కనేస్తున్నది. బొత్తిగా నాగరికత లేదు. పిల్లల్ని యిలాగా కనిపారేయరాదు ఫూల్ వాళ్ళని పెంచి గొప్పవాళ్ళని చేయటం భారమైన పనిగాదూ. అదంతా నా నెత్తిన రుద్దాలని చూస్తున్నావు. ముమపు యిద్దర్ని కనచ్చు అన్నారు గానీ యిప్పుడు ఒక బిడ్డేనని సలహా యిస్తున్నారు. కు.ని. అవలంభించవేం? అన్నీ నేనే నేర్పాలా? అని వురిమాను.

యెదిరించడంలో గట్టిదే, మీరు జాతీయతపిత చెప్పినది అమలు చేయండి. అది సరియైనపద్ధతి. అని హేళలగా నవ్వింది

కు.ని. మెథడ్సన్నీ ఫెయిలయినై. గర్భ నిరోధక ఫిల్స్ ఓడిపోయినై. ఆమె ఆరోగ్యమే గెల్చింది. ఎబార్షన్ పేరెత్త నీయదు.

నా స్నేహితుడు మళయాళీ. వాడిపేరు దేశికన్. వాడు డియమ్మోఓ అయినాడు. భార్యా, ఒక కూతురు ఆభార్యా చాలా మోడరన్. కోసి చూసినా గర్వంలేదు స్నేహశీలి, సోషల్‌వర్కర్

మీ ఫామిలీని చూడాలి. మీరే తెస్తారా? నేను వచ్చి చూడనా? అనడిగింది.

యేయుంది చూసేందుకు? అన్నా.

ఆమె నవ్వింది. మీరింత హేండ్సమ్‌గా మంచిగా ప్రెండ్లీగా వుంటారుగదా, యెటువంటి స్త్రీని తెచ్చుకున్నారో చూడాలని అడుగుతున్నాను అన్నది.

అదా నల్లగా పొట్టిగా గొరిల్లా వలే ఉంటుంది. ఆధునిక పద్ధతులు అలవాట్లూ లేవు. కొబ్బరిచిప్పలో పచ్చడి వుంచుతుంది ఆచిప్పతో పప్పుచారు వండుతుంది. సత్తెపాలలో చల్ల చిలుకుతుంది. స్టయిలిస్‌గా వుండదు. పల్లెటి గొట్టులాగా వుంటుందీ అన్నిటికీ బెరుకే ఆడదైతే చాలు అనుకొని తెచ్చుకున్నా అన్నా అయినాసరే ఆవిడని చూడాల్సిందే అన్నది.

మంచి ఛాన్సు వచ్చింది. ఈవిడచేతే బుద్ధి చెప్పించచ్చు అనుకున్నా.

మీరే వెళ్ళిచూడచ్చు. యేమీఅనుకోకపోతే ఇదుగో అడ్రెస్ నాకు పనున్నది. వూరెళ్ళి పనులు చేసిపెట్టి రావాలి అని తప్పించుకొన్నా థాంక్స్ నేనేవెళ్తా అని అడ్రసు అందుకున్నది

నేను మద్రాసు వెళ్ళి, సిరంజీలు, కళ్ళద్దాలూ, మోడరన్ సర్జికల్ ఇనుస్ట్రుమెంట్స్ కొని నా స్నేహితుడికిచ్చి వచ్చేప్పటికి పదిరోజులు పట్టింది. హియరింగ్ ఎయిడ్ యేజంట్ నా ఫ్రెండ్ రైల్లో తారసపడి లాక్కెల్లాడు. యెవరికైనా హియరింగ్ ఎయిడ్స్ కావాలంటే డిస్కౌంటు మీద తగ్గించి యిప్పిస్తా. పారిస్ నించి పవర్‌ఫుల్ మోడరన్ యెయిడ్స్ తెచ్చాను. అవి తుప్పు పట్టవు, స్విచ్ పాడుగాదు. గారంటీ యిస్తాము. పాడైతే కొత్తదిస్తాము. వాటర్‌ప్రూఫ్, వాటి బ్యాటరీలు మనదేశం వచ్చేసినై వాడి చూస్తే పైనంగా లేదంటే అంతకంటే పవర్‌ఫుల్‌వి యిప్పిస్తా అలా వుత్సాహంగా అంటున్నాడు భోజనమవుతున్నది స్వీట్ పలావు తింటున్నా కుర్మా బాగుంది

"కావాలి నేనే కొంటా లాభిస్తుందా లేదా చూసి తర్వాత డబ్బిస్తా

యెందుకనుమానం? ఆడియో మీటర్ తెచ్చి టెస్ట్ చేస్తే యెంత అడ్వాన్సయిందీ తెలుస్తుంది'

అది అవసరం లేదు చెముడుగాడు చెప్పేదీ వినిపించు కోదు అర్థం చేసుకోదు ఇది వాడితేనన్నా దారికొస్తుందేమోనని

స్నేహితుడు బాగా నవ్వాడు

మరి అటువంటి మనిషెందుకెన్నుకున్నావు?

పెంటపోగునందు రత్నంబున్న విడిచిననునేయెంత వెర్రి అయినా అని తెచ్చా

పతితా? భ్రష్టా? సంఘసంస్కారం చేశావా?

అవేమీ కాకుండా మొదటి నుంచే నిఘావుంచి కాపాడుతూ వచ్చా

“మరి రత్నం అంటుంటివే సాన పట్టకపోయావా?

“నన్నే ఆ పని చేసుకో మన్నది.”

“ఐసీ. భర్త కంట్రోల్ నీకే అసాధ్యమైందన్నమాట. హోమియోలో వంధత్వం వదలగొట్టచ్చు అని వున్నదే, అలాగే పిల్లలు పుట్టకుండానూ, కుటుంబ నియంత్రణ యీజీగావుండే మాత్రలు లేవూ? ఇప్పుడు హోమీయోపతీ బాగా వ్యాప్తిలోకొస్తున్నది రామాచారిని కన్సల్టు చేయి.’ అని లేచాడు నేను లేచాను.

దేశికన్ తెమ్మన్న స్టెతస్కోపూ, మోడరన్ థర్మామీటర్ ప్లాస్టిక్ సిరంజీలూ యిచ్చేయాలనీ వాళ్ళింటికెళ్లాను. అతను కాంపు కెళ్లాడుట. మిసెస్ దేశికన్ వున్నది.

‘రండి, రండి మీకు బాగా పని కల్పించారే నాభర్తగారు

‘నాటేటాల్. నా ఫ్రెండ్స్‌ను మీట్ కావటానికి అవకాశం కలిగింది.’

“కూచోండి. అవన్నీ తెచ్చినందుకు థాంక్స్. టీ పట్రా అని కుక్‌తో చెప్పింది.

ఇద్దరం యెదురెదురుగా సోఫాలో కూచున్నాము. టీ వచ్చింది. ఆమె కప్పుల్లో టీ పోసి పాలూ పంచదారా వేసి నా ముందుకు నెట్టింది. బిస్కట్లు.

"మీరిచ్చిన అడ్రస్‌కి వెళ్ళి వచ్చా. ఆమె బాగా మోడరన్ వుమన్. చాలా అందంగా మాట్లాడుతారు. సివిలైజ్డు అండ్ వైజ్ తన బాధ్యతలు బాగా తెలుసు. బాగా రీజన్ చేస్తారు. మీరే కిలాడీలాగా వున్నారు. మీకు కొంత కీర్తి వచ్చిందా, యెవరైనా కార్టూన్ వేస్తారని భయం వల్లా. లొంగి వుంటానేమోననే భయం వల్లా అలా మాట్లాడుతూ బిహేవ్ చేస్తున్నారు. నేను సోషల్ వర్కర్నని చెప్పుకున్నా "యేమి చేస్తుంటారు" అనడిగింది. చాలా మంది పిల్లల్ని కనగూడదని తెలియజెప్పి, పద్ధతులు నేర్పుతానన్నా.

వర్కూ చెప్పటమూ సులభమే కానండీ, వింటారనీ, ఆచరిస్తారనీ నాకు నమ్మకం లేదు. బాగా ఎడ్యుకేటెడ్ పీపులే వినరు తక్కిన మతాలవాళ్లు స్వేచ్ఛగా కనేయటం లేదు? చదువు చట్టా లేనివాళ్లు, అందం చందం లేనివాళ్ళు కని పారేయటం లేదూ? సందేహిస్తున్నారా? మరో బిడ్డని పోషించాలే అని మధన పడుతున్నారా లేదు. అలా వెళ్ళింది ధోరణి. ఆయన ఇంజనీరు, భార్య ప్రొఫెసర్. ఇద్దరూ అందంగానే వుంటారు. మంచి కల్చరున్న ఉద్దరికీ. నేనేమీ అవలేక పోయినాను! ఇహ ఇల్లిటరేటూ తక్కువ కులస్థులూనా, మా అయ్య యీ్తానైనంతమందని కనాలి అంటాసు. అని నవ్వాడు. "కూడూ, గుడ్డా యివ్వద్దా? అన్నా. పన్లో యెట్టేస్తాం అని నవ్వాడు. శంతనుడంతటివాడు ఒక్క కొడు

కు వల్ల పెద్దగా వుపయోగం లేదని బెస్త అమ్మాయిని సత్యవతిని చేసుకున్నాడు. బర్త్ కంట్రోల్ మెథడ్స్ అమలు చేశాడా, లేదు అని నవ్వింది మీ లవర్. మీరన్నట్టు కొబ్బరి చిప్పల్లో వుంచిన ఆహార పదార్థాలు నాకెక్కడా కంటబడలేదు ఇల్లంతా యెంత అందంగా వుంచిందీ. ఆమె ఇంటీరియర్ డెకరేటర్‌గా స్వయం గా జాబ్ సృష్టించుకోవచ్చు. సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీమ్ కింద డబ్బు శాంక్షనౌతుంది." అన్నది టీ తాగుతూ బిస్కట్లు తినసాగింది.

అయింట్లో వున్నవన్నీ కొన్నదినేనే. ఆమెకి యెటువంటివి కొనుక్కోవాలో గూడా తెలియదు. అట్లా పెరిగింది. అన్నీ వంకర టింకర గిన్నెలూ, మంచాలూ కొనుకున్నది అని నవ్వాను.

'మీకు కొనరాని బైటపడని జెలసీ వున్నది. మంచం వంకరగా యెలావుంటుందీ? పోనీ ఒప్పుకుందాం. మీరు పుష్కలంగా డబ్బీయరని తెలుస్తున్నది. ఇస్తే మంచివి కొనుక్కోదా?

కొనుక్కోదు. వాళ్ళవాళ్ళకిచ్చుకుంటుంది. వాళ్ళకు కొని పెడుతుంది.

అది అభిమానం వెల్లడిస్తుంది నిరాడంబరంగా వుండాలని యేమో. నేను ఎడియంపో యింటికి వెళ్ళాను. ఇల్లు చిమ్మిన కేసపుమూలగా వున్నది. నీళ్ళు పారబోయిసై తుడవలేదు. గుర్రము బొమ్మ విరిగిన దానితో పిల్లాడు ఆడుతున్నాడు. వైలిన్‌కి తాడు కట్టి గోడకు వేలాడదీసింది ఇల్లాలు. మానె మొహం. మాసికవేసిన చీర, చీటీ గుడ్డ జాకట్టు, గోరు వెచ్చని నీళ్ళకాపి

మాసిన గ్లాసులో పోసి చేతికిచ్చి తాగేయండిఅన్నది ఎడియం ఓ భార్యా. డబ్బు లేకనా? వాళ్ళ నాన్న జిల్లా జడ్జి, ఎడియంబ బాగానే సంపాయిస్తున్నాడు. భార్యాను లోకువ జేసి గేలిచేయ నిదీ పొద్దుబోదు. అదీ మీ సైజం. ఆమెని తప్పు పట్టే బుద్దులు మీరే ఆపరేషన్ చేయించుకోక పోయారూ? భయమా?

లేదు లేదు స్పెషలిస్టుగానీ, ఎక్స్‌పీరియన్సున్న సర్జన్ గానీ అందలేదు. అని వచ్చేశా.

## 6

"ఇక్కడ హోమియోపతి వైద్యం మీద గురివున్నవాళ్లు పుష్కలంగా వున్నారు కానిమంచి హోమియో వైద్యుడు లేడని బాధపడుతున్నారు. నువ్వు వచ్చి యిక్కడ ప్రాక్టీసు చేయా ల్సింది. నేను కాంట్రాక్టు పద్ధతిమీద గల్ఫ్‌దేశాలు వెళుతున్నాను హోమియో హాల్ గూడా రన్‌చేయవచ్చు. జర్మనీ నించి తెప్పిం చిన ఔషధాలు గూడా వున్నాయి. నువ్వు రాకపోతే యివన్నీ పాడై పోతాయి. నీ ఫామిలీని తెచ్చుకోవచ్చు.

మిత్రుడు కురియన్

ఆ వుత్తరం చదివి కొత్తవూరు చూడచ్చని సంతోషించాను అపరాజితను ప్రయాణానికి సిద్ధం కమ్మన్నాను. పెద్దగా సామా నేమున్నది గనక. వున్నవి ఫోల్డింగే, పాత్ర సామాను దానమి చ్చేయ మన్నాను. నల్లుల మంచం వద్దన్నా. స్ప్రింగ్ కాట్స్ ఫోమ్ బెడ్స్ కొంటున్నా. అన్నిటికీ నవ్వుతుంది. అంత నవ్వేం దు కొస్తుందీ? నువ్వు కొన్నవి తెచ్చేందుకువీళ్ళేదు. అని వురిమి చూశా. యెదుటి నుంచీ వెళ్ళిపోయింది అపరాజిత.

కొత్త వూరు, కొత్త మనుషులూ, కొత్త పేషంట్లూ కొత్త రోగాలు, చాలా ఆనంధమిచ్చాయి. కాని మంచి యిల్లు దొరక లేదు, వసతిగా లేని యింట్లో దిగాము మెయిడ్ కుదరలేదు. మరీ హిరణ్యాక్ష వరాలు అడుగుతున్నారు. పనివాళ్లు.

ఇంటికి వచ్చేప్పటికి మంచి తిండి పెడుతున్నది గాని, చాలా పని తగిల్ంది అపరాజితకి. చూస్తుంటే నాకే కష్ట మని పించింది. దోమల బాధ వల్ల జ్వరం, ఇన్‌ఫ్లెక్షన్ వల్ల కలరా వచ్చినాయి పిల్లలకి. దోమ తెరలు తెచ్చి కట్టాను. మందులు వాడాను.

నువ్వు పెళ్ళి చేసుకోలేదని మా అమ్మ సాయానికి రాలేదు గానీ అపరాజితా! చేసుకుని వుంటే వచ్చి వుండేదే. మా అమ్మ చాలా దయగలది. "పాపం! బిడ్డనుగని పదకొండో నాటి నుంచే లేచి అన్నీ తానే చేసుకుంటుందిట అని జాలిపడింది మా అమ్మ నీ పిల్లకి నలుగు పెట్టుకోమని సున్ని పిండి గిన్నె నిండా పెట్టి పంపించింది మా అమ్మ. గుర్తుందీ? అటుంటే కన్నార్పకుండా చూసింది.

'మీరు చేసుకోవచ్చుగా. నాకు చేయవచ్చుగా. మీ అమ్మ జాలిగుండె నాకు పనికివచ్చేదిగా' అన్నది.

నాకు పెళ్ళిలో నమ్మకం లేదు అపరాజితా! నా అంత మంచివాడు న్నాడా. నిన్నెంత దయగా గౌరవంగా చూస్తున్నా నూ' లోకానికి వెరిచానా? సంఘానికి వెరిచానా. కాన్‌కిన్‌కా? ఆవిడ రాకపోతేనేం. నేను సాయం చేస్తా."

'పోనీ వుత్తరం రాసి పడేయండి. వస్తారేమో' అన్నది.
"యేమని వ్రాయాలి? అనడిగా అమాయకంగా చూస్తూ.
"ఇలా అంతా ముఖ్జిడ్డుగా వున్నది అమటా అని.'

సడేలే. అలా రాస్తే ఆసలేరాదు. వంట మనిషున్నది. పనివాళ్లున్నారు. కారున్నది. ఇక్కడికి తిరుపతి దగ్గర తలనీలా లివ్వటానికి, పాత మొక్కుబడులు తీర్చుకోవటానికి రావల్సిందీ అని రాస్తే మరునాడే పూడిపడుతుంది. పెరుగూ అన్నం తింటూ అన్నా. తలెత్తి చూస్తే నవ్వుతున్నది, నవ్వొందు కొస్తుందీ. నేనే సెగ్గుకొస్తా. నేను గొప్పవాడ్ని నేను జిందాబాద్! అనిలేచా

అల్లప్పచ్చడి మీ కిష్టమని చేశా వదిలేశారేం. పైత్యం తగ్గేదిగా! అంటున్నది. ఉదేం మనిషి? వంత పాడదేం?

## 7

"అపరాజితా' అని కేకలేశా.

యెదురుగావచ్చి నిలబడింది. చూడగానే మెయిడ్ అనుకో వచ్చు, అంతసీధిగా వుండటయెందుకూ? "చరియన్ నా ఫ్రెండ్. ఆర్‌యమ్‌వో. క్వార్టర్సులో వున్నారు వాళ్ళు. అయనమరద లికి సూడిదలిస్తున్నారుట. నిన్ను పేరంటానికిరమ్మని ఫోన్ చేశాడు. నువ్వెదో దోడ్లోబావి దగ్గరున్నావు. నన్ను చెప్ప మన్నాడు. బండిమాట్లాడుకుని వెళ్ళు'. నాకు వాళ్ళుతెల్యదే. అన్నది. కొంగుతో మొహం అద్దుకుంటూ.

చెప్పాగా, హాస్పటల్లో అవరణక్వార్టర్సు వుంటారానీ. బండివాడు తీసికెళ్తాడు.

ఇంటి కొచ్చి బొట్టు పెట్టి ఆడవాళ్ళు పిలవరా?
అదంతా పాతపద్ధతి ఇప్పుడిదే ఫాషన్. నువ్వు వెళ్ళాలి. వస్తుం దని ప్రామిస్ చేశాను.

యేదిఫాషన్? మగవాడు పసుపు కుంకానికీరమ్మని పిలవటమా? పోనీ కనీసం ఆమేఫోన్‌చేయచ్చుగా క్రాసెగ్జామినేషన్ జరుగు తున్నట్టున్న దినాకు.

మిసెస్ చెరియన్ స్టోన్‌డెఫ్, మెయుట్ పాడైందిట రిసీవర్ కొనాలిట. ఆమె ఫోనెత్తదు.
"పోనీ యిద్దరం వెళ్ళచుగా."

నువే హర్ట్ అవుతావు, ఇదేనా నువుతెచ్చుకున్న ఆడదీ అని ముక్కుమీద వేలేసుకున్నారనుకో. అయ్యో! నేనెంత అందవిహీనంగా వున్నానో! అనుకుని బాధపడతావు. పోనీ పిల్లల్ని తీసికెళ్ళు సంతోషిస్తారు. అన్నానవ్వుతూ. థాంక్స్, బండికి రానూపోనూ బాడుగిస్తారా? మిష్టెత్తుకోనా? అన్నది నవ్వుతూ, మాటఅంబించాగదా అని గద్యం. మావాళ్లొచ్చారా? కల్లిబొల్లియేడుపులూ, లబలబలూ విని యిచ్చేశావా? దేవుడిని పూజించుటం మానవైతివి. దేముడిపీటకింద తాంబూలందక్షిణా పెట్టుకుంటావుగా. ఈసారి కడివాడుకో. ఉంటె నీకేయిస్తా. ఇవాళఫీజే మీరాలలేదు. బొగ్గులబస్తాపంపుతానన్నాడు కంట్రా క్టరు. అనినవ్వేశా యేమిటికుదిర్చారు కంట్రాక్టరుకి'

పెళ్లికుదిర్చా. మంచి బోజనంలేక, యింతరుచిగా వండి వేళకి పెట్టలే, దగ్గుపట్టుకున్నది. చిక్కి శల్యమైనాడు వండు కోటంరాదు తిలక్ మహారాజల్లే. పెళ్లిలో నమ్మకం లేదంటరే.

ప్లేటు ఫిరాయించారేం. ఫిరాయించలా, వాడికి చచ్చేభయం లేచిపోతుందేమోనని ఆడదాన్ని తెచ్చుకోలేదుట. ఈఅమ్మాయి అట్లాటిది కాదు. అసూర్యం పశ్య, అనాఘ్రాతపుష్పం, తొడిమ యిదని పూవు, హోకుసైస్సెతో డాక్టరేట్ తెచ్చుకున్నది. నేను భరోసాయిస్తున్నాగా అంటే కట్నం లాగకుండా పెళ్లిచేసుకోటా నికి వొప్పేసుకున్నాడు. నువ్వా అమ్మాయిని పెళ్లికూతుర్ని చేసి ఫంక్షన్ నీకు తెలిసిన వాళ్ళను పేరంటం పిలవాలి. ఇంకా నిలేస్తుదేమోనని "పనివున్నదని" అంగలుపంగలేస్తూ వేళ్ళి పోయినా.

దోవలో పేషంటును చూసి క్లబ్ కెళ్లి యెంజాయ్ చేస్తుం డంగా చెరియన్ వచ్చాడు. డబ్బుపెట్టి రమ్మీ ఆడాము చెరి యన్ కోల్పోయాడు. అయినా హుషారుగా వున్నాడు.

పోదాంరండి. ఇవాళ భోజనం చేసి వెళ్లాలి. గట్టిగా చెప్పింది తెమ్మని, తేవాలి. యెనిమిదైంది. అనిలాగాడు,

తీరావెళ్లేప్పటికి అపరాజితా పిల్లలు అక్కడేవున్నారు. ఈపాటికి యింటికి వెళ్ళిపోయి వుంటుందనుకున్నా ఇంతపేపేం చేతంటం?

తైనాన్ టేబిల్ ముందు అందరమున్నాం, చెరియన్ మరదలు అన్నది. అపరాజిత మంచి ప్రెజెంట్ తెచ్చిచ్చిం దండీ? నిమ్మాకాయి వూరగాయి యెంతరుచిగావున్నది. నేను ప్పుడే ముక్క చప్పరించితినేశా. అపరాజితకు గోల్డ్మెడ లివ్వచ్చు, అంగువూటా, చూస్తుంటెనే నోరూరింది. జిహ్వలేచి వచ్చింది. మీ ఆంధ్రా వూరగాయిలు చాలారుచిగా వుంటాయి.

అపరాజిత నవ్వుతూ చెప్పకెళ్ళింది.

ఆయనన్నీ మెచ్చాలండీ. ఆయినే నాచేత పెట్టించారు. అరవై కాయలు తరిగితే ముప్ఫయికాయల రసం పిండించారు. పాళ్ళూ ఆయనే చెపుతారు. ఆవకాయి పాళ్ళూ ఆయినే చెపుతారు. నేనన్నీ సిద్ధం చేస్తాను. మిరపకాయలు యేరి, తొడిమలు తీసి తుంపి యిస్తారు. యెండ కొట్టితే గ్రైండర్లో వేసి పొడిచేసి యిస్తారు. ఆ గోల్డ్ మెడల్ ఆయనకే యివ్వండి. నన్ను చూపిస్తూ అన్నది. ఫూల్. అలా చెప్పరాదని సంజ్ఞలు చేస్తుంటే గమనించకుండా చెప్పకెళ్ళింది. కొండజాతి మనిషిలాగా కల్చర్ లేకుండా మాట్లాడుతున్నది.

చెరియిస్ భార్య సు.గుణ అపరాజితనడిగింది.

పిల్లల్ని అలా వుంచారేం?

అపరాజిత నావేపు తర్జని చూపింది.

నేనే చెప్పాను. చెవులూ ముక్కులూ కుట్టించేందుకు ల్లేదు. అలాటి పిచ్చి పన్లు చేయకు. అని.

పోనీ మంచి దస్తులేయచ్చుగా. అంతా మగసంతానమే అనుకున్నాం సుమండీ. పేర్లు చెప్పమని అడిగితే ఆడపిల్లల పేర్లు విన్నాం. యెంతో ఆశ్చర్యపోయాం. అపరాజిత బడాయి చేయిలేదు. లేదు చాలా సంతోషించింది. ప్రాణం హాయిగా వున్నాది. తలంటు సులభం అన్నది. ఆమె సంగతెందుకూ స్కూల్ హెడ్మాష్టరే అన్నాడు. మీరు చాలా తెలివిగలవారు. మంచి గుడ్డలేశారు. తక్కిన ఆడపిల్లల్ని చూడలేక ఛస్తున్నాం

ఒళ్ళంతా చూపిస్తున్నారు. యేం చేయాలో తెలియదు. నేను మంచి యూనిఫామ్ సూచించాను. అపరాజిత నవ్వు తున్నది. అదిగాదండీ, నేనేమో థర్డ్‌వర్డ్ బడుగుదేశం. ఆయ నేమే ఎడ్వాన్స్‌డ్ కంట్రీ. అభివృద్ధి జెందాల్సిన దేశం. ప్రగతి సంపాయించిన దేశానికి లొంగి వుండాలి చూడండీ. అపుడే అభివృద్ధి సుకరమవుతుంది. కాసులుగలవాడె రాజు. బలవంతుడు పైకొనిరాగా వంగినవానికి మేలగును.

వెల్ సెడ్. బాగా అర్థమైంది అన్నది మరదలు నీరజ డిన్నర్ యెంజాయ్‌చేసి వద్దైందని నా మనిషికోసం చూశాను. చరియిన్ నా భుజం తట్టుతూ వివరించాడు.

మీరు ఫామిలీతో వెళ్లానికి సిగ్గుపడతారని తానే వెళ్ళగల నన్నారు అపరాజిత. నేనే బాగా రాత్రయిందని ఒంటరిగా పోరాదని నా కార్లో దింపి వచ్చా. అపరాజిత చాలా సెన్సిటివ్. మీరు ఆటలు పట్టిస్తారన్నారు. లేదా కోపమొస్తే గేలిచేస్తా రన్నారు. యెలాగైతేనేం వొప్పించి దింపి వచ్చా. నవ్వు తున్నాడు.

ఇదేం మనిషి? నాది బ్రాడ్ మైండ్. నామీద నేరం మోపిందే. యెప్పుడు ఫ్రెండ్లీగా వుండాలో, యెప్పుడు బెట్టుగా వుండాలో గూడా తెలియదే దీనికి. నిజం పలక్కపోతేనేం. హాల్వామర్ వాడలేదూ కల్చర్ లేదు. నాగరికతా లేదు. అగ్ర హారీకులు అనుకున్నా.

8

రిని దగ్గరే వుంచితే పిల్లలు గూడా, పూజలనీ, పెళ్ళనీ, చీరలనీ, నగలనీ అడగచ్చు అని దూరదృష్టి గలవాడినై హాస్టల్లో వుంచేశా. ఇహ దీని తరంగాదు వాళ్ళను పెడదారి పట్టించటం.

మావాళ్ళ పిల్లలు పరీక్షలనీ, కోచింగ్ అనీ వస్తూ వుండే వారు. ఇక్కడ మంచి కోచింగ్ సెంటరున్నది. పూసుకు తిరక్క పోగా మః భావంగా వుంటూ యేదో ఫార్మాలిటీస్ చూపుతూ వండి వార్చేది. నన్ను గూడా పరాయివాడిని చూసినట్టే చూసింది.

మరీ దిగులుగా వుంటున్నావు. యాత్రా టికెట్ కొంటాను. యాత్రలు చేసిరా. మా వాళ్ళొస్తే పలకరించవేం మేమేం చేశాం మామీదెందుకు కోపం? అన్నారు పిల్లలు. పోనీ నోము నోచుకో అని పర్మిషనిచ్చా.

ఆ ఆ నోచుకుంటా. పదహారు ఫలాల నోము నోచుకుంటూ అని నవ్వింది. నవ్వినందుకు సంతోషించా.

యేమేం ఫలాలు కావాలి. మెయిడ్ సర్వెంటుకు చెప్పా రేపు వచ్చేప్పుడు తెస్తుంది.

నా కజిన్ నోచుకుంటానంటే దాని మొగుడు తెచ్చి పెట్టాడు మీరే తేవాలి అని బాగా నవ్వింది.

నువ్వు మాట్లాడుతున్నా నవ్వుతున్నా పళ్ళమీదికి పెదిమ లెక్కి వికారంగా వుంటుంది మొహం. సర్లే యేమి తేవాలి.

వేపపళ్ళు, కాకరపళ్ళు, విషాముషిణీ, చేదు దోసపళ్ళు, కుంకుడుపళ్ళు అని వల్లె వేస్తున్నది.

యెంత పొగరు అని వెళ్ళిపోయినా, మళ్ళా మాటలు లేవు. అట్లా అని గమ్మునుండదు. చుట్టాలు వస్తుండగానే యెదురేగి, యిహిహీ, లోనికి రండి. పట్టుచీరలే పెడతాము. అంతా క్షేమమా చిక్కిపోయినారు. నేబలవపెట్టనా అంటుంది పిగ్‌స్నీట్‌లాగా మూతి కదిలిస్తుంది.

వాళ్ళూ తగ్గవాళ్ళే యేడుపు మొహంపెట్టి నవ్వుతూ లోనికే వస్తారు. వచ్చినపని నెరవేరేదాకా పస్తాయిస్తారు వెళ్ళేప్పుడు.

నువ్వక్కడివిరా. వస్తూ, పోతూ వుండాలి. విడివిడిగా వుండిపోతే దూరమైతే కార్యకరామతులెట్లా అవుతాయి. మాసాయ వుండాలి. వూగుతూ మాట్లాడుతూ చేతులు తిప్పిందా యిల్లాలు.

మీరన్న తేమీ వుండవు. అయన చేయరు. నేను చేస్తుంటే అన్నీ గేలి చేసి అడ్డుపడి నొప్పిస్తూ వుండి, తాను బ్రహ్మానందం పొందుతారు. పెడపెడగా వుంటే పొదుపు వుద్యమం జరుగుతుంది రైలు ఖర్చులు, తిండి ఖర్చులు మిగులుతాయి. పోనీ పెళ్ళి వద్దాము అనుకున్నాననుకొండీ, మరొకతను తెచ్చుకుంటాడు. నిగ్గదీశాననుకోండి నీకు అడిగే హక్కులేదు, నాకు తెచ్చుకునే హక్కున్నది నేను మగాడిని నువ్వు నోరు మూసుకుని పడుంటే నీకు, నీపిల్లలకు నే చేయగలిగిన మంచి అంతాచేస్తాను. నేనేమీ

నీకు ద్రోహం చెయ్యటం లేదు. అలా అంటారండీ. ఒకసారి ఈ శాస్తి అయింది. దేముడే నన్ను కనికరించి, రెండవ అమ్మాయికి బాగా డబ్బున్నవాడిని చూపించి వాడితో పోయేట్టు చేశాడు లేకపోతే ఆమె తనంతట తాను వెళ్ళి పోయేదాకా నవ్వు వున్న చోటే వుండు. నేను పంపగలిగినది పంపుతాను. అని వుత్తరం పడేశేవారే, రాసి వుంచారు. పోస్ట్ చెయ్యడం మరిచిపోయరు నవ్వుతూనే యీ వాగుంంతా వాగింది. ఒట్టిట్రిబూట్. అంతబ్లంట్ గా చెప్పక పోతేనేం. వాళ్ళవాళ్ళకు అనారోగ్యంగావుంటే సాయమున్నాననీ చెప్పచ్చుగా. ఉన్నది లేనట్టు, లేనిది వున్నట్టు చూపించే యింద్రజాలమే ఆనంద మిస్తుంది.

ఆమె తలవూపి, అదీ నిజమే. మళ్లా సస్తానంటూ వెళ్ళింది

## 9

డాక్టర్ కరుణ తన తల్లిని తెచ్చింది. తల్లికేమో హోమియోలోనే నమ్మకమున్నదట. ఆవిడ కంప్లైంట్స్ వింటున్నా.

బాగా వినపడటం లేదు బాబూ. చెముడొచ్చిందేమో. అందరూ నవ్వుతున్నారు. హోమియో వైద్యంతో చెముడు తగ్గుతున్నదంటున్నారే. మీరు తగ్గిస్తారా? యెన్నాళ్ళు పడుతుంది? అంటున్న మనిషి తొంబయ్యో పడిలో వున్నాది. వెలగల చీర, రవికా, నగలూ, ఖరీదైన చెప్పులు, కళ్ళజోడు. కట్టురు పళ్ళూ తలకు రంగూ.

ఆ ఆ తగ్గిస్తా. ఒకవారమయేప్పటికి తగ్గిపోయి, ఢాంఢాం అని వినిపిస్తుంది. సింపతీ కావాలని అడుగుతున్నాదని అన్నా

డాక్టర్ కరుణ నవ్వు పైకి రాకుండా దాస్తూ అటు చూసింది.

డోలు వినబడుతుంది బాబూ. మనిషి మాట్లాడు తుంటేనే వినపడటం లేదు. మొహం చూసి గ్రహిస్తా? చాలా నిదానంగా మాట్లాడితే వూహిస్తా. గడబిడ చేస్తే వూహించలేక ఒకదానికొకటి సమాధానంచెప్తే నవ్వుతారు. ఇంటి మనుషులేమిటీ, పనివాళ్ళు చుట్టాలు, పరాయి వాళ్లు. కళ్ళజోడు తీసి కళ్లు తుడుచుకున్నదా వృద్ధమాత.

తల్లి స్వంత ఘోషికి అడ్డు కట్ట వేయాలని కరుణ మార్చి అడిగింది.

మీరు ఫ్యామిలీతో వుండటం లేదూ. యెవరూ కనబడరేం లోపల శబ్దమూ లేదు. పుట్టింటికెళ్లారా. మీరు హోటల్ నుంచి కేరియర్ తెప్పించుకుంటారా? కుక్ వున్నదా?

'పిల్లలు హాస్టల్స్‌లో వున్నారు. ఆమె లోపల యెక్కడో యేదో చేసుకుంటూ వుంటుంది సోషలైట్ కాదు. పుట్టింటికెళ్ళదు వెళ్ళి చూసి రమ్మని చెప్తూ వుంటా. విననట్టూరుకుంటుంది, కుక్‌ని పెట్ట నివ్వదు. అవతల పని మనిషితో సఖ్యంగా వుండదు. ఎడ్మినిస్ట్రేటీవ్ పవర్ లేదు. పిచ్చిదానల్లే అన్నీ తానే చేసుకుంటూవుంటుంది. అదేమిటంటే వర్క్ ఈజ్ గాడ్ అంటుంది. నాగరికత నేర్పడం కష్టమే. అర్‌డాల్స్. ఎక్స్‌క్యూజ్‌మీ యిప్పుడేవస్తా ఈ పత్రికలు చూస్తూ వుండండి, అని లేచి పోయినా.

లోపలికెళ్ళి చూస్తే, చిప్స్ చేస్తున్నది అపరాజితా. వాళ్లు నిన్ను చూస్తామంటున్నారు. యేదో మాట్లాడాలిట. టీ పట్రా. అని వచ్చేశా.

ట్రేలో టీ, బిస్కట్లూ, కేకు ముక్కలూ చిప్సువుంచిన ప్లేట్లు మంచినీళ్లి గ్లాసులూ వుంచి తెచ్చి యెదురుగా బల్లమీదుంచింది. హాలులోమూలగా వున్న బల్లమీదకూచున్నది. పక్కనకూచోమని వాళ్లెదట చెప్పాలా? కామన్‌సెన్సుయేదీ. అన్యోన్యంగావున్నట్టుందత్తూ?

ముందు వృద్ధురాలు సంతోషించింది, టీ తాగింది. బిస్కట్లు తిన్నది. ఇటాగ్రిమా! నాపక్కనకూచో. దూరంగా కూచున్నావేం టీ చాలారుచిగాచేశావు. సాల్టుతప్కట్లూ నువే చేశావా?

"నేనే చేశానత్తయ్యా, బజారు నుంచి తెచ్చినవాటిలో వుప్పుయెక్కువ, నేనుపక్కువవేస్తాను. బాగున్నాయా?'

'చాలాబాగున్నాయి. యెవరు నేర్పారు. డాక్టారడిగిఁది,

'పత్రికలో కుకింగ్‌టిప్స్ అనిపడతాయి. అవిచదివి చేసి చూస్తూవుంటాను."

"చాలాటైమ్ పడుతుందే.

పడుతుంది. కాని పనిచేసుకుంటుంటే మనసుకి విశ్రాంతిగావుంటుంది. యేమీచాతగాదనీ, మోస్ట అండ్ టాలెంటెడ్ లేడీ అంటారని చేరుస్తువుంటాను. ఇది వరకో పియనగారి భార్యని మిసెస్‌రాంగ్ అని పిలిచేవారుట యేదిత్తినా తప్పులు దొర్లేవిట. నవ్వింందెలాగైతెనేం.

డోర్ కర్టెన్స్, విండో కర్టెన్స్, క్రాస్ స్టిచ్, కచ్‌వర్క్, ఎంబ్రాయిడరీ అన్నీ మీరే చేశారా? అంత టైమెక్కడిదీ? కుక్ లేదన్నారే. రిలెటివ్స్ హెల్ప్ చేస్తారా? అనడిగింది డాక్టరు చిప్స తింటున్నాది.

వో పాత చినిగిన శారీ కట్టుతుంది. జాకట్టుకూ కన్నాలే. మాసిక లేస్తుంది అందంగా. ఆ అలవాటు వదిలినందుకు సంతోషించా.

ఆ పని చేయటానికి అంత మంచి చీర కట్టాలా? అన్నా. అంటే పనివాడిచేత చేయించాలి అని నా ఐడియా.

ఇంతకన్న మంచి వున్నాయండీ మీరిచ్చినవీ. ఇది పమిట కొంగు వేపు పగిలితే కట్టు కొంగువేపు తిప్పికట్టాను, అటు గూడా మంచి ప్రింటున్నది. డ్రైక్లీనింగ్‌కి యిచ్చివచ్చారుగా అందుకే నేనే వాష్ చేస్తా మీకది నచ్చదైపాయె.

వాడు కట్ చేయడూ?

చేయటం లేదు. గుర్తు చేస్తే రేపు, రేపు అని టలాయిస్తు న్నాడు. రబ్బరు వూలా వాడినై తీగలు బాగా పొడుగైపైసె

లోపల యెట్లావున్నా విండోసిల్ అందంగా వుంచితే, దోవన పోయే వాళ్లు విండో చూసి, లోపలంతా అలాగేవుంటుంది అనుకుంటారు' యెవరన్నా వచ్చినప్పుడన్యోన్యంగా వున్నట్టు మాట్లాడలేవూ. పెడవరంగా మాట్లాడతావేం.

అదో మోస్తరుగా చూస్తూ నవ్వింది. ప్రస్తుతం అన్యోన్య ముగా వున్నట్టు కనబడటానికేం చేస్తె కనబడతాము.

దీని గ్రాంధికము యిదీ. పొగారు దింపేయాలి. నిప్ ఇట్ యిన్ ది బట్. మన యెదురింటామె వచ్చి వళ్ళింది. ఆమెకు రామాయణం వినిపించాలిట కోడలుకి తెలుగు రాదట. బోంబే అమ్మాయి, మరాటీ వచ్చు. నువ్వు చాలా బా.గా చదువుతూ అం తరార్థం గూడా చెప్పగలవు అనివాళ్ళ యెదుటి పోర్షనులోవున్నా

మె నిన్ను పొగుడుతూ చెప్పిందిట. నువ్వెళ్ళవినిపిస్తూ వుండాలి అన్నా చాలా పెద్ద మనిషినీ మర్యాదస్తుడిని నేను.

అలా చేస్తే మన అన్యోన్యత ఆమె గుర్తిస్తుందన్న మాట బాగానే వున్నది గానీ, నేను రామాయణం చదువుతుంటె చూసి మీరు అలా సుందర కాండ పారాయణా, జపతపాదులూ వాళ్ళకి నేర్చి, వాళ్ళ చదువులు పాడు చెయ్యకు. కష్టపడి చదవాలి. హై ర్యాంకు రావాలి. పెద్ద చదవి. పెద్ద జాబ్స్ చేయాలి. బి.కామ్. చదివించాలనా నీవుద్దేశం. క్లర్కుపనీ, టీచరువుద్యోగం చేస్తుంటే చూసి సంతోషించాలని పథకం వేస్తున్నావా? అని నా చేతులో పుస్తకం లాగి గోడవితలకి గిరాటేశారు. నేను పారాయణ చేయటం లేదు. అందంగా తెనిగించారంటె చూస్తున్నాను, అని చెప్తే వినిపించుకోకంబా వాళ్ళకు పిచ్చి నమ్మకాలు అలవాటు చేయకు అని కసిరి వెళ్ళిపోయారు. ఒకవేళ ఆ యెదుటి పోర్షనులోని పిల్లలు విని పాడైపోతారేమో. వాళ్ళు మాత్రం పెద్ద చదువులు చదవద్దా? అన్నది తొణక్కుండా.

ఎంత ఇగో. పట్టుదలగా మౌన వ్రతం పట్టాను. వ్రతం తప్పినా ఫలం దక్కలేదు. వారం గడిచింది. నెల గడిచింది. నా మేనత్త వైద్యం కోసం వచ్చింది. అంతా విన్నా. ఆమెకి యూరిన్ ఇన్‌స్పెక్షన్. ఉండాలి నయం చేస్తాను, అంటే వున్నాది ఈ అపరాజితకు మడి తెలియదని భయపడిపోయినా. కాని రెండు పూట్లా తలారా స్నానం చేసి వండి పెట్టింది. విస్తరే వాడింది. నా మాటే చెల్లుబడి అవుతుందని నిరూపించాను.

నా ఫ్రెండ్ మంచి మెస్ స్టార్ట్ చేశాడు. ఫంక్షనుంది

పిలిచారు. నువ్వూ మా అత్తయ్యా గుడికి వెళ్లారు. ఇంట్లో లేరని చెప్పాను. నిన్ను తప్పకుండా పంపమన్నారు. వాళ్లే వచ్చి తీసికెళ్తారుట. నువ్వు వెళ్ళిరావాలి రేపు. నేను ప్రామిస్ చేశాను." అన్నా. "మీరు వెళ్ళి యెంజాయ్ చేసివస్తే చాలు గదండీ. నాను పూసుకు తిరగటం రాదు. మోటు మనిషిని". అన్నాడు. అత్తయ్యకు ఫలహారం వడ్డిస్తున్న

"మా నాన్నపోయి యాడాది కాలేదు. సాంవత్సరీకం కానిదీ ఫంక్షన్స్‌కి అటెండ్ కారాదు నేనని చెపితే నిన్ను పంప మన్నారు. అది గూడా చెప్పాలా?" అన్నా. అత్తయ్య పుప్పా తింటూ తలెత్తి నావంక చూసింది.

రెండోమారు వడ్డిస్తు అపరాజిత అన్నది.

అంటే, మీ వుద్దేశం, మీ నాన్నగారు నాకేమీ కారు అనా? బాంధవ్యం లేదనా? మీరు పాటించే ఆచారం నాకు వర్తించ దనా? 'యెక్కడో రహస్యంగా, గుళ్ళో పెళ్ళిలాటిది చేసు కున్నారు. దండలు మార్చుకున్నారు.' అని మీ నాన్నగారు నలుగురితో ఒప్పుకున్నారంటిరే. అంతలోనే మాట తభావతా" మజ్జిగ నింపిన వెండి గిన్నె అత్తయ్య దగ్గరగా పెట్టి, అరటి పండు వొలిచి విస్తట్లో వుంచి, యెదుటినించి వెళ్ళిపోయింది. ఈ అత్తయ్య మా నాన్నకు చివరి చెల్లెలు.

అబద్ధమాడుతున్నానని, ఆవిడ యెదుట ఋజువుచేసింది. నా మాట నెగ్గాల్సిందే. మగ మహారాజుని గానా? మరునాడు అత్తయ్య సంగతి నే చూస్తాలే అని అపరాజితను వూదరపెట్టి

అయిదింటికల్లా తరిమేశా. నా ఫ్రెండ్సు వచ్చారు. కారు హారన్ కొట్టగానే, రెక్క పట్టుకెళ్ళి కార్లో కూరి తలుపు బిగించా.

కాని ఖర్మకొద్దీ ఆ పూటే పేషంట్సు ఆపకుండా వచ్చారు. మందులూ అమ్మాల్సి వచ్చింది. కుర్రాడిదూ రాలేదు. మెడికల్ హాల్ సద్ది తాళం పెట్టి యింటికి వచ్చేప్పటికి అపరాజిత వచ్చి స్నానం కానిచ్చి అత్తయ్య సంగతి చూసింది. చేతిమీద నీళ్ళు పోస్తు కంటబడింది. లైటు వెలుగులో చూస్తే టైమ్ యెనిమిదిన్నర. అత్తయ్యను చేయిపట్టుకు తీసికెళ్ళి మంచం మీద వుంచింది. ఆవిడ గజేంద్రమోక్షం చదివి వినిపించమన్నదిట. కింద కూచుని చదివి వినిపిస్తున్నాది. నేను దుస్తులు మార్చుకుని వచ్చాను. టైమ్ తొమ్మిది.

అప్పుడే వచ్చేశావేం. ఫంక్షనయిపోయిందీ? డిన్నరున్నాదే. తలెత్తి నిర్వికారంగా చూసింది అపరాజిత.

ఫంక్షనయిపోలేదు. ఆహూతులు కిక్కిరిసిపోయారు. మీ ఫ్రెండ్సు నన్ను జనంలో వదిలేసి వెళ్ళిపోయారు. ఎంటర్‌టెయిన్ మెంటున్నది. నించో గలిగినంత సేపు నించుని చూశాను. ఇంకా వస్తున్నారు. పెట్టేస్తున్నారు. కుర్చీలు ఖాళీ లేవు. నించోలేక వచ్చేశాను. మీ అత్తయ్యకు ఫలహారమన్నా పెడ్దామనిపించి వచ్చేశా.

వాళ్ళు వెతుక్కోరూ? అదేం మర్యాద?

వెతుక్కోరు. వెతికి వెతికి నేనే గుర్తించి చెప్పి, రాసి యిచ్చి వచ్చా. అంటున్నది నవ్వు దాచుకుంటూ.

ఫ్రూట్. వాళ్ళే దింపేవాళ్ళు. లేదా నేనే వెళ్ళి తెచ్చే వాడిని. కుర్చీ ఖాళీ కాగానే ఆక్రమించలేదూ.

## 11

మావాళ్లు వస్తున్నామని వ్రాశారు. చాలాపన్లున్నయట కోర్టు పనీవైద్యమూ, పెళ్లిచూపులూ, ఇంటర్వ్యూ, సముద్ర స్నానం. దైవదర్శనం గురుదర్శనం వాళ్లకు వుపదేశం చేసినగురువు ఆనందస్వామి భక్తులకోరికమీద శాంతియజ్ఞం చేయించటానికి వచ్చియీ వూళ్లోబైఠాయించాడుట కిప్‌హిర్ అవుటాఫ్ సర్క్యులేషన్ అనిగూఢంగా 'వ్రాశాడు బాబాయి మేమే వండుకుంటాము అనివేలువిడిన పిన్ని వ్రాసింది అంటే చిన్నఅమ్మచివరి కూతురు. నూరెకరాల అసామీభార్య. టోకరా వేయుట్లాగా అని మధన పడ్డాముందే పసికడుతుందైపాయె. ఆవేశపడుతుంది. తొందరపాటూ రిహార్సల్స్ లేసుకుంటున్నా. చారుమతి అనే మళయాళీ నర్స్‌తో బజారెళ్లింది అపరాజిత. కొత్తగా రెడీమేడ్‌షాప్ ఓపెన్ చేశారుట బెంగాలీఘోష్‌బాబు. మంచి పాప్లిన్, సిక్కజాకెట్లు, ఎంబ్రాయిడరీవర్క్ చేసినవి వచ్చాయిట. అండర్‌వేర్స్, బాడీస్ అన్నిసైజుల్లోనూ వున్నాయిట. కొంతవెలగలవి కొంటెయీసికఫాస్క్ యిస్తారుట. ఇద్దరూ నవ్వుకుంటూ యింటికివచ్చారు. తెచ్చుకున్నవి కొడిగి చూసుకున్నారు. రసీదులుచూసుకుని ప్యాకెట్సు విడదీస్తున్నారు. “మీదీ ప్రపోర్షనేట్‌బాడీ అపరాజితా. అందుకని మీనంబర్‌వి మీకు చక్కగా ఫిట్‌అయినాయి, నేనుఊన్స్‌వేసుకోవాలి లేదా కుట్టువూడదీయాలి మీరు తెల్లని తెలుపు బ్రైట్‌కలర్ జాకెట్టు మీ

వంటిమీదెంతో బావున్నాది అపరాజిత నావంకచూసింది, చారుమతితో అన్నది.

మీ కాంప్లిమెంటుకి చాలా థాంక్స్. ఆయన్తో చెపుదురూ. మళ్ళా పరిశీలనగా చూసి అన్నది. అలావున్నారేం?

యెలావున్నానూ?

ఆముదంతాగినట్టున్నది మొహం. యెవరైనా వస్తున్నరా నేను మాయంగావాలా. అని నవ్వింది. చారుమతి చూస్తు అన్నది. చాలాహుషారుగా వుంటారండీ. యేదోముణిగిరది. జాకెట్ బిగుతుగా కుట్టావు అని టైలర్తో అంటుంటె, అక్కయ్యలావైంది. అనిటైలరూ, నువ్వు సన్నబడాలి పొట్టతగ్గించుకోవాలి అని యిాయినటీజ్ చేశారు. నేను మానసికంగా తయారుకావాలియేవరింటికెళ్ళి అపవిత్రంచేయాలీ ఆలోచించాలి.

మాయిుల్లు అపవిత్రంచేయుండి, నోఅబ్జెక్షన్ యేవరండీ వస్తున్నాదీ మీమదరా? అనిడిగింది నవ్వుతూ.

మా అమ్మచాలామంచిది. అందంగావుంటుంది. దానిపిల్లలు బుద్ధిమంతులు. శ్రద్ధగా చదువుకుంటున్నారు. వీళ్ళా? యెబ్బె! యేడోశానాభయంభక్తి శ్రద్ధాలేవుదాన్నిపిల్లల్ని తెచ్చియిక్కడుంచితే వీళ్ళు బాగుడతారు అన్నది. అపరవుతా! నీపిల్లలు బుద్ధిమంతులు. కొన్నాళ్ళక్కడుండండి మీరంతా అన్నాను.

వాటీజ్అలిడియా మిస్టర్ కన్నింగ్హామ్గారు? మీ కజిన్సంతావచ్చి కలిసివుండి చదువుకుంటుండగా వాళ్లని చూపి

చదువుకుందామదు కోనివాళ్లు యివాళ బుద్ధితెచ్చుకుంటారా? యెన్ని నేరాలకులైసాటి పిల్లలమీదికి వాళ్లకే పెద్దచదువుల్లో సీట్లుచ్చిసై. భోతనం చేద్దురుగాని రండి. అనికిచన్‌లో కెళ్ళింది సర్వెంగ్‌కి సాయంచేస్తున్న చారుమతి అన్నది.
మా యింటికి రండి.

మాళ్ళంతా యెంత కల్చరున్నవాళ్లోచెపుతూ భోజనం కానిచ్చి బెడ్‌రూమ్‌లోకి వెళ్ళిపోయినా.

తెల్లారిలేచిచూసేప్పటికి యింట్లో అపరాజితలేదు. భోజనం పెళ్ళికి చుట్టాలోచ్చేశారు. అందుకు సంతోషం కలిగింది గానీ, వాళ్ళకి యిల్లెట్లావుంచాలో, గిన్నెలు వాడకం, పనిమనిషితో సెగ్గుకురావటం తెలియలేను.

దీనిచే ఎట్లాపని చేయిస్తున్నాది? అన్నది పిన్ని.

చేయుంచదు. తానే చేసుకుంటుంది. మాకు సర్వెంటున్నదని చూపుకోటానికి పనిమనిషి అన్నా.

యేటండీ! తప్పుపకుతున్నారూ. పెద్ద పెద్దయిళ్లల్లో చేస్తున్నాన్నేను. యెవరూ తప్పులెన్నిలేదు. నన్ను మాన్పించదలుచుకుంటే ముణ్ణెల్ల జీతమిచ్చి, బోనసిచ్చి మాన్పించాల. ఆసంగతి తెలుసుకోముందు. రోజులు మారాయి. స్ట్రయిక్ చేస్తాం యెవురూ నీకందరు. యెల్లల్లు. అంటూ బెదిరిస్తూ వెళ్తుంది పనిమనిషి.

పాలకావే గిన్నెతో పప్పుచారు. కూర కుక్కర్లో బిరుగు తోడు బెట్టారు. బాండిచిల్లి పడింది. కుక్కర్ హంరి హెండిల్ విరిగింది. సేప్టీవాలు కవుడింది. హీటర్ స్విచ్‌పాడైంది. రిపేరు చేయించా అన్ చేసిమంచిపోతారు. అహల్యను రాయి గమ్మనిశపించాక గౌతముడికి అహల్యలెనిలోటు తెలిసి రాసాగిందట అలావున్నది నా పరిస్థితి. వీళ్ళువెళ్ళాలిగా. అన్నీ అన్నీ చేసిపెడుతున్నా గబాగబా భోజనం పడక, నడుంపట్టుకు పోయింది, అయినాబింకంగా పత్తరంవ్రాసి పడెశా. వైద్యము పనులూ పూర్తికావచ్చినాయి. నీకు తెలియజెస్తాను. వద్దువు గాని. అక్కడేవుండు. తొంధరపడి రావోకు. వాళ్ళకియిబ్బంది అని.

ఇరవై రోజులైది ఆరోజు మధ్యాహ్నం లేవలేక పడుకుని వున్నా. బత్రూంలోకే సరానరి పచ్చేశాడు పేషంటు. వాడె ప ద్బాంధవుడల్లే కనిపించాడు. వాడి సోది వింటున్నా. ప్రిస్కిప్షన్ రాసిస్తే మందులు కొనుక్కుంటాడుట వంటినిండా దద్దుర్లు యెర్రని గీతలు నులకతాళ్ళల్లే వస్తున్నాయిట. దురదలు గోకంగానే వళ్ళంతా పాకుతాయిట. రాత్రిళ్ళు నిద్దర్లేదుట. యేదో చప్పుడు పేషంటు లోపలికెళ్ళి చూసి వచ్చాడు.

మా పిన్నిగారు లట్టూబట్టా కట్టేస్తున్నారు. వాకిట్లోకి కారు పచ్చింది. ఒకబ్బాయి రానసి మొరాయిస్తున్నాడు. ఇంకా ట్రీట్‌మెంటు తీసుకోవాలి పుండమన్నారుట. ఇంటర్వ్యూ కాలేదు సోమవారం ఇంటర్వ్యూట.

పేషంటు సాయంతో అతికష్టంమీద లేచి లోపలికెళ్ళా.

పిన్నీ భోజనమైందీ? వెళ్తున్నారేం, పొద్దున్నే చెప్పలేదేం అన్నా నిలబడి.

పోస్టుకార్డు నా ముందు పడేసింది. వంగలేక అట్లాగే చదివాను. అపరాజితా కూర్మారూ వచ్చేస్తున్నారు మెయిల్లో.

నువ్వు రావద్దని రాసి వుంటావు. రావటం లేదని అనుకొన్న మొండి మనిషిలాగా వున్నాదే. నాల్రోజులాగలేదా? ఇక్కడే వుండిపోవచ్చామా శెలవులని పనిముగించుకోవాలని వచ్చాము కారేజి సర్ది తీసికెళ్తున్నాం. రైల్లో తింటాంలే. పరవాలేదు. గిన్నెలు దొడ్లో పడేశాను. మెయిల్ టైమయింది. మీ బాబాయి టికెట్స్ కొంటానని ముందే వెళ్ళిపోయారు. దణ్ణెం మీదనుండి చీరలూ తువాళ్ళు ఆరీఆరని తడి గుడ్డలు వేరే సంచిలో కూరింది పిన్ని. అందరూ ఒకళ్ళనొకలు నెట్టుకుంటూ, పిలుచుకుంటూ వెళ్ళి కార్లో దూరారు.

మళ్ళా శెలవులకొస్తాంలే. ఏమనుకోకు. యెక్కడా ఖాళీ లేక మీ యింటికొచ్చేశాము! ఈమాటు ముందే అరేంజు చేసుకొని ట్రావెలర్స్ బంగ్లాలో దిగి నీకు ఫోన్ చేస్తాం. పిన్ని చెయ్యి వూపుతుండగానే కారు కదిలిపోయింది.

ప్రిస్క్రిప్షన్ అందుకుని పేషంటు వెళ్ళిపోయాడు. పిన్ని కొడుకు శ్యామసుందర్ యింటర్వ్యూకి తయారవుతూ కుర్చీలో కూచుని చదువుకుంటున్నాడు. నేను ప్రయత్నించి పడుకున్నా మెయిల్ లేటేమో. వుత్తర మేమై వుంటుంది? అని ఆలోచిస్తుండగానే మాగన్నుగా నిద్ర పట్టింది.

కుదిలింపుకి మెలకువ వచ్చింది. అపరాజిత రానేవచ్చింది

కథా నిలయం
5233
శ్రీకాకుళం



అన్నం తింటారా? వుప్మా తింటారా లేవగలరా? అంటున్నది. నా వుత్తరం అందలేదూ? వచ్చేశావేం?

యేం వుత్తరం? యెప్పుడు పోస్ట్ చేశారు. యేమనిరాశారు రావదని వ్రాశారా? అందలేదు సుమండీ. యెడ్రస్ యేమని రాశారు. రైల్లో మీ ఫ్రెండ్ భార్య్య నన్ను చూసి బలవంతంగా రైలు దింపింది. వినీతకేమో జ్వరం వస్తున్నదిట. తగ్గలేదు. ఫోన్ చేస్తే తెలిసిందిట. సరాసరి వచ్చేసింది. ఆ గదిలో పడుకున్నది. చూస్తారా? లైబ్రరీ మూశారు. మెస్ క్లోజ్ చేశారన్నది. శ్యామ సుందర్ని చూసింది. నవ్వుతూ పిలిచింది. రండి సాయంపట్టండి. ఈయన్ని లేవతీయాలి. భోజనమయ్యాక మాట్లాడుకుందాం?

డైనింగ్ టేబుల్ ముందున్నాం. నాకుర్చీ మీద డన్‌లప్ పిల్లో వుంచింది అపరాజిత టైమ్ చూస్తే రెండున్నర. చారు అప్పడం, వడియం, పళ్ళ ఖారం, పళ్ళ గోంగూర పచ్చడి. మంచి నెయ్యీ పెన్నా, మీగడా, బెండకాయ వేపడం, పెరుగు, బసుమతి బియ్యంతో వండినఅన్నం. అన్నీ దుచిగా వున్నాయి

అన్నెట్లా చేశావూ?

యేంచేశానేం చెయ్యలేదు. అన్నం వండి, కూరా, చారు పెట్టాను. తక్కినవన్నీ హోమ్ మేడ్ ఫుడ్స్ అని షాపు ఓపెన్ చేశారు. యెలా వుంటాయోనని తీసుకున్నా.

అన్నీ తిని లేచాం. రిలాక్సిల్ అయింట్‌మెంట్ రాచింది నడుంమీద. యేదీ మీ మందుల పెట్టె. నడుం నెప్పికి మందు

వేసుకుందురుగాని. లేవలేకపోతే పేషంట్సంతా యింటికి వచ్చేస్తారు. వినీతకి మందు యిద్దురుగాని, షెల్ఫులో వున్న పెట్టె తెచ్చియిచ్చింది. ముందు నాలిక్కి మంచి రుచి వచ్చింది.

గిన్నెలన్నీ వాడిందే పిన్ని. గిన్నెలెక్కడివి?

అవన్నీ యెందుకు. ప్రాతిప్రత్య మహిమ వల్ల చేశాను. దానికి మందిచ్చి పడుకోండి. రాత్రికేం తీసుకుంటారు.

నువ్వు పో. అన్నం తిను, రాత్రికి కందిపచ్చడీ అన్నం చాలు. నేను దాని సంగతి చూస్తాలే. యెక్కడున్నదీ ఫోన్ చేయకపోయినా. హడావిడిగా వెళ్ళిపోయారు చుట్టాలు.

ఈ మాట వచ్చినప్పు మీరుండ దలచు కున్నన్ని నాళ్లు వుందురుగాని దాన్ని విదేశం పంపును, అప్పుడర్జంటుగా వచ్చి మిమ్మల్ని డిస్టర్బ్ చేయలేదు. అని ఓదారుస్తూ వ్రాయండి. అని లోపలికెళ్ళింది.

మాటకి మాట తెగులు, నీటికి నాచు తెగులు అనిదెప్పుతూ వుండడం సరదా? శ్యామ్సుందర్ నవ్వుతూ ఆమెవేపే చూశాడు.

ఒక వారమయేప్పటికి లైఫ్ నార్మల్సీకి వచ్చింది. శ్యామసుందర్ ఇంటర్వ్యూ ముగిసింది. వెళ్ళిపోయాడు.

సయోధ్య వెలిగిద్దామనిపించింది. వినీతా జ్వరం తగ్గిపోయిందని వెళ్ళిపోయింది. క్లాసెస్ పోతాయిట.

రాత్రి అయింది. మంచం మీద కూచుని యేదో చదువుకుంటున్నది అపరాజిత. కాళ్ళమీద తలపెట్టి పడుకున్నా.

దిలీప్ బాబూ, శాంబాబూ వాళ్ళకి భార్యనెట్లా చూడాలో గుడా తెలియదు. పార్టీకొచ్చారా. వాళ్ళని సరిగా తిననివ్వరు. 'అయిపోయిందా తినటం పోవాలి. డ్రైవరు వెళ్ళిపోవాలి. పూర్తిగా యివ్వరు నాకు సాయంకాలంపూట కాసేపే యిస్తారు. అని తొందరపెట్టాడు దిలీప్. యెంతసేపు తింటా. రెండోసారి మూడోసారీ హెల్ప్ చేసుకోరాదు. ఎటికెటీ కాదు. వెలువటే తినగలిగినవన్నీ ప్లేట్‌లో వడ్డించుకుని నిదానంగా తినచ్చు.' అంటాడు శాంబాబు. పాపం వాళ్ళిద్దరూ సరిగ్గా తినకుండానే ప్లేట్లు క్రిందపెట్టి చేతులు కడుక్కుని వచ్చేశారు. నేను మంచివాడిని గనక అందరూ తినటమయిపోయి ప్లేట్లు కింద వుంచేసినా నువ్వింకా పెరుగు వడ్డించుకుంటూ తింటుంటే, నిలబడే వెయిట్ చేశాను. నా అంత మంచివాడున్నాడా అంటున్నా.

దిండు నా తలకింద వుంచి కాళ్ళు లాగేసుకున్నది.

ఆ బాబులిద్దరూ కనీసధర్మం పాటించి ఆ స్త్రీలకి స్టేటస్ యిచ్చారు. అంతేగాక వెంటబెట్టకుని వచ్చారు పార్టీకి. వాళ్ళతో వెళ్ళు, వీళ్ళతో వెళ్ళు అని పరాయివాళ్ళతో వెళ్ళిపోలేదు. ఇంటికెళ్ళేప్పుడు గుడా వెంటబెట్టకునే వెళ్ళారు.

డేల్ కార్నేజ్ పుస్తకాలు కొనిచ్చి చదవమన్నా. డోంట్ నో. నీకవి వంటబట్టలేదే. యెవరితో వెళ్తే యేమిటీ ఆవిడ ఇన్‌వైట్ చేసిందీ కాడిలాక్ కారు అట్రాటీవ్‌గా వున్నది దాంట్లో వెళ్ళాలని వుంది వెళ్ళాను. ఆవిడతో వెళ్ళాలని గాదు. ఫూల్. నీది సంకుచిత స్వభావ్. మనుషుల్ని తప్పపట్టి నిందిస్తు వుంటావు.

నీ పిల్లల్ని పెద్ద చదువులు చదివిస్తున్నావా లేదా?

నీవు నేర్పిన విద్యయే నీరజాక్ష! నన్ను మీరనుమానించ లేదూ. ఆయనెవరో జాయింట్ కలెక్టర్ బెంగాలీ ఆయన నా పక్కన కుర్చీలో వుండగా చూచారు. 'నీతో నవ్వుతూ మాట్లాడుతున్నాడే నీ పక్కనున్నాడే వాడవుతు సైజర్. వాడి వాలకం చూసి వాళ్ళింటికెళ్ళేవు. వాడి వైఫ్ గూడా తగ్గదే. స్నేహంగా వున్నట్టే కనబడుతూ గుప్పెట్లో పెట్టుకుంటుంది. అన్నారు మరిచారు. కాడిలాక్‌లాగా అట్రాక్టివ్‌గానూ లేను. నేను స్నేహశీలినీ గాను. బ్రూట్‌సి. మీరు అనవసరంగా భయపడుతున్నారు. దెప్పి లేచి పోయింది.

## 12

దీనికీ, దీని పిల్లలకీ అన్నీ నేనే చేయాలల్లే వున్నాది. నలుగురితో మంచిగా వుండి, పన్లు నెరవేర్చుకుందామని లేదు. పోనీ మా వాళ్ళను చూపొస్తు వుంటే వాళ్ళే మీ చెస్ చవుకగా కుదిర్చిపెట్టేవారు. అదీ లేదు. పగబట్టినట్టు, కక్ష బట్టినట్టూ వెళ్ళడు. బలవంతంగా తీసికెళ్ళినా, పూసుకూ తిరగడు, కలుపుగోలుతనంగానూ వుండడు. పై పై మర్యాదలు పాటిస్తుంది. నిగ్గదీస్తే 'సూదికోసం సోదికిపోతే పాతరంకులన్నీ బైటబడినాయట' ఆ సామెతలాగా నా బయాగ్రఫీ పబ్లిష్ చేస్తారు. వారికదో వినోదం. తప్పులన్నీ నావేగా, డబ్బులేనివాడు డుబ్బుకి కొరగాడు అని నా వల్లేమవుతుందీ. అడ్మినిస్ట్రేషన్ రాదని కితాబిస్తిరి, మీకు చాలా ఇన్‌ఫ్లుయన్సు, పాప్యులారిటీ సమర్థతా వున్నాయి గదండీ. అలా ప్రూవ్ చేస్తు చాలా మాచెస్ ఫిక్సు చేశారు చౌకగా. మీ తెలివితేటలు వృథాగావటంలా అన్నది. వాడిగా వేడిగా మాట్లాడటం యిష్టం,

నేను చేయగలిగినంతా చేశాను, పెద్ద చదువులైనై, పెద్ద జాబ్స్‌లోకెళ్ళారు, ఆజీతాలే ఆకర్షిస్తాయి, నేనే కలగజేసుకుంటే' అవచ్చేవాళ్ళు వుచితంగా అన్నిపన్లూ నాచేత చేయించుకుంటారు నేను చేసేవి వుచితంగానే చేస్తాననుకో, కాని యితరులతో పని బడినప్పుడు గూడాకిమున్నాస్తి అని కూచుంటారు, నేనేకాపిటల్ పెట్టాలా, పెట్టను, అది నా తత్త్వానికి విరుద్ధం,

అందుకే వదిలేయుండి, చూస్తూ కూచోండి, నన్ను చూస్తూ కూచోమని చెప్పారు. ఇప్పుడు మీరది ప్రాక్టికల్పె చూపించచ్చు. ఇప్పుడు నిన్నెవరూ యేమీఅనరు. నేను వుత్తరాలు రాస్తాను. అదిగూడా అనవసరం. మావాళ్ళు మా అమ్మ గూడా తప్పు గూడా వీడిదే ఆవిడదిగాదు. ఆవిడవన్నీ మన ఆచారాలే, మన పద్ధతుల్. వీడే తనిష్టమొచ్చినట్టు చేసి ఆవిడను అణచిపెట్టి వుంచాడు. ఆవిడ మాట చెల్లుబడి కాకుండా చేశాడ. అంటున్నారు. నువ్వందర్నీ చూసివస్తుంటే నీకేమంచిది. మరీ యెక్కడికీ వెళ్ళకుండా. యెవరినీ చూసి రాకుండా నీవే కచ్చ పెంచుకుంటున్నావు. మావాళ్ళు ఒకరికి ఉపకారం చేసేవాళ్ళే గానీ, నీవాళ్ళల్లె నెత్తిని చెయ్యిపెట్టాలని చూడరు. అని దగ్గరే వున్నది గదా అని నెత్తిన చెయ్యిపెట్టి అభినయించా. మంచం దిగి వెళ్ళిపోయింది.

చెప్పేది సరిగా అర్థం చేసుకుందామనేదే లేదు. అండర్ స్టాండింగ్ కెపాసిటీ లేదు అని అర్థమయింది. దీని పిల్లలూ తగ్గ వాళ్ళే యెవర్నో ఒకర్ని హుక్ చెయ్యలేరు. అదీ నేనే చూడాలా నేను తెగతెంపులు చేయనుగదా. నా సహాయం యెప్పుడూ వుంటుంది. క్రైసెస్ వస్తే నాతో చెపితే నేను హెల్ప్ చేస్తా. నాది మంచి మనసు నేను ఆనెస్ట్, నేను జిందాబాద్. నా వంటివాడు లేడు. యెటువంటి ప్రాబ్లమ్స్ అయినా టాకిల్ చేయగలను.